



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 321 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 26 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 321 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 26 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది



పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణను చేపట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. జనగణనతోనే దేశం ఎక్స్ రే, స్కానింగ్ రిపోర్టు తెలుస్తుంది..సరైన డేటా ఉన్నప్పుడే ఎవరి ప్రాతినిధ్యం ఎంతనేది తెలుస్తుందన్నారు. దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగాయ్.. మోదీ ప్రజల ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతోంది..

వివరాలు 2లో..

## డ్రైవర్ హత్య, డోర్ డెలివరీ కేసు.. హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

- సుబ్రహ్మణ్యం హత్య కేసులో స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- 90 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఆదేశాలు
- ఆదేశాలపై హైకోర్టును ఆశ్రయించిన అనంతబాబు



పెన్ పవర్ డెస్క్:దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు లో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.

వివరాలు 2లో..

## ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

- ఏపీ ముఖ్యమంత్రిపై మంత్రి నిమ్మల పొగడ్తల వర్షం
- తలకాయలు తీసే నేత అంటూ జగన్ పై ఫైర్
- తిరుపతి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:నాయకుడంటే ప్రజల తలరాతలు మార్చే చంద్రబాబులా ఉండాలి కానీ తలకాయలు తీసేలా ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ రోజు తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మంత్రి నిమ్మల

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

- ఇంటి భోజనం అనుమతించలేమని జైళ్ల శాఖ పిటిషన్
- అటెండర్ సౌకర్యం కల్పించలేమని పిటిషన్‌లో పేర్కొన్న జైళ్ల శాఖ
- కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డికి కోర్టు ఆదేశాలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి జైలులో ఇంటి భోజనం అనుమతించలేమని, అటెండర్ సౌకర్యం కల్పించలే మని జైళ్ల శాఖ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి అరెస్టైన విషయం తెలిసిందే. జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలని కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. జైలులో ప్రత్యేక వసతుల కల్పనకు కోర్టు అనుమతినిచ్చింది. వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన

వివరాలు 2లో..

# కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా

- చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటానని వెల్లడి
- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తాను కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబసభ్యులు కూడా భాగస్వాములు అవుతారని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో పీ4పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగో ఆవిష్కరించిన ఆయన.. అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. "పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోంది. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి. కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదే. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలి. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్టు 10లోపు పూర్తిచేయాలి. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలి" అని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా.. 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని తెలిపారు.

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు


- రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం
- నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ
- 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య



వివరాలు 2లో..

## మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడి



పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు. 2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో

వివరాలు 2లో..

## రఘునందన్ రావు ఆ విషయంలో ఎందుకు ఒత్తిడి చేయడం లేదు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని రఘునందన్ రావు కోరుకుంటున్నారని విమర్శ
- బిల్లుకు ఆమోదం తెలపకుండా బీజేపీ నేతలు అనవసర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ కాకపోయినా బిల్లు తీసుకు వచ్చారన్న ఆది శ్రీనివాస్



పెన్ పవర్ డెస్క్:బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్ రావు ఎందుకు ఒత్తిడి చేయటం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. బీజేపీ అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు

వివరాలు 2లో..

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

- పాకిస్థాన్ ఎలాంటి దుస్సహాసానికి ఒడిగట్టినా మన దళాలు అప్రమత్తంగా ఉండాలన్న సీడీఎస్
- ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ అప్‌డేట్‌గా ఉండాలని సూచన
- ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో మాట్లాడిన అనిల్ చౌహాన్



పెన్ పవర్ డెస్క్:భారతదేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగు తోందని, పాకిస్థాన్ ఎటువంటి దుస్సాహసానికి ఒడిగట్టినా మన దళాలు 365 రోజులు, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి చెందిందని, సైన్యం కూడా ఎప్పటికప్పుడు వ్యూహాత్మకత, కార్యాచరణ,

వివరాలు 2లో..

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



పెన్ పవర్ డెస్క్:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు.కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి

వివరాలు 2లో..

## ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి..



పెన్ పవర్ డెస్క్:తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధృతి పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు తెలిపారు.

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా మిగతా చోట్ల కూడా ముసురు వాతావరణం నెలకొంది.రెండు రాష్ట్రాల్లోని వాగులు, వంకలు, నదులకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా లంక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. రాబోయే మూడ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్వేలో అదే తేలిందా? ఇలాగయితే కష్టమేనా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లు సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాలలో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలను...**

అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది.

**ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను...**

జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

# ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. తలకాయలు అయినా, మామిడి కాయలు అయినా తొక్కించుకుంటూ పోతున్నాడని ఆరోపించారు. ప్రజల తలకాయలు తీసే నేత జగన్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తలను జగన్ అంతలా భయపెట్టాడని ఆరోపించారు.

**స్వల్పకాలంలోనే మంచి ప్రభుత్వమని పేరు..**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో స్వల్ప కాలంలోనే మంచి ప్రభుత్వమనే పేరు తెచ్చుకున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. వైసీపీ నేతలు తమ కక్షలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికే మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు.

# ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు

రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి సైన్యం పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని సూచించారు.యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో-టెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటారని అనిల్ చౌహాన్ అన్నారు. ఏం జరగబోతున్నా మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- మొదటి పేజీ తరువాయి

మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా

- మొదటి పేజీ తరువాయి

పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని.. విశాఖపట్నం జిల్లా చివరలో ఉందన్నారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి సీఎంకు అధికారులు వివరించారు.

## మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- మొదటి పేజీ తరువాయి

పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది

- మొదటి పేజీ తరువాయి

కుట్ర పూరితంగానే మోదీ ప్రభుత్వం జనగణన ఆపేసిందని రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కులగణన దేశానికే రోల్ మోడల్ అన్నారు రాహుల్. కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించాం.. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణ సర్కార్ దగ్గర మాత్రమే ఉంది.. తెలంగాణలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల డేటా ఉంది.. సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనులు అభివృద్ధి చెందొద్దని కుట్ర జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనుల నిధులను కేంద్రం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. దళిత గిరిజనులను అంటరాని వారిగా చూస్తున్నారు..ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. దళిత గిరిజనుల సంపదను అదానీ , అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని అన్నారు రాహుల్ గాంధీ.

ఓబీసీ చరిత్రను %=ూా, దీభూ% అణచివేస్తుందన్నారు రాహుల్ గాంధీ. కేంద్ర బడ్జెట్ లోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయమే జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత ఓబీసీలకు రిజర్వేషన్లలోనూ న్యాయం జరగడం లేదు..దేశంలో ఏ సంస్థలోనూ బడుగు బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు.

## విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన

మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి

విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి

ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిప్సా కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

## మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఒక సహాయకుడు, అవసరమైన మందులు, మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్, పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీని అనుమతించాలని కోర్టు పేర్కొంది.అయితే, జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్ దాఖలు చేసింది. అటెండర్ సౌకర్యం కల్పించలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డిని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## డ్రైవర్ హత్య, డోర్ డెలివరీ కేసు.. హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

- మొదటి పేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చునని స్పష్టం చేసింది.మూడేళ్ల క్రితం కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హత్య చేసిన అనంతరం డోర్ డెలివరీ చేయడం సంచలనంగా మారింది. ఈ కేసులో అనంతబాబు నేరం అంగీకరించినట్లు మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్ బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండుకు పంపించారు. ఆ తర్వాత ఆయన మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు.అయితే, తమకు న్యాయం కావాలని, ఈ కేసును సీబీఐతో విచారణ జరిపించి అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరింది. ఈ కేసులో న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆ కుటుంబానికి హామీ ఇచ్చింది.

మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు, కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం ఇటీవల కోర్టును ఆశ్రయించగా ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం అంగీకరించింది. 90 రోజుల్లో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేయాలని ఆదేశించింది. ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు చుక్కెదురైంది.

## హెచ్‌సీఏ బాధ్యతలు జస్టిస్ నవీన్ రావుకు అప్పగింత

పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించిన తెలంగాణ హైకోర్టు

వరుస అరెస్టుల నేపథ్యంలో అసోసియేషన్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత

హెచ్‌సీఏ అక్రమాల కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఒక కీలక ఉత్తర్వును జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పర్యవేక్షణ బాధ్యతలను జస్టిస్ నవీన్ రావుకు అప్పగించింది. హెచ్‌సీఏలో వరుస అరెస్టులు జరుగుతున్న నేపథ్యంలో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అసోసియేషన్ వ్యవహారాలను ఇకపై జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షిస్తారు. హెచ్‌సీఏ అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అధ్యక్షుడు జగన్మోహన్ రావు, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆ క్లబ్ అధ్యక్షురాలు కవితను అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. జగన్మోహన్ రావు నకిలీ పత్రాలతో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## రఘునందన్ రావు ఆ విషయంలో ఎందుకు ఒత్తిడి చేయడం లేదు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకూడదని రఘునందన్ రావు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తమ పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ అని పేర్కొన్న ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయడం లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో వారికి అన్ని అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి రఘునందన్ రావు పాఠాలు చెప్పవలసిన అవసరం లేదని ఆది శ్రీనివాస్ అన్నారు. సామాజిక

న్యాయం అంటేనే కాంగ్రెస్ అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసుకుంటామని ఆది శ్రీనివాస్ అన్నారు.

ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే

# బాధ్యత తీసుకుంటాం

- సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయంతో పొగాకు కొనుగోలు
- రైతులెవరు అధైర్య పడొద్దు... అండగా ఉంటాం
- తప్పుడు ప్రచారాలతో రాబందుల్లా రెచ్చగొట్టే ప్రయత్నం చేయొద్దు
- రైతులను గందరగోళపరచొద్దు
- ఇడుపులపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి





**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ జూలై 25**

ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని కొంత సమయమనం పాటించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఇంకోలు మండలం ఇడుపులపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం సంచల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రేమ అభిమానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో ఇబ్బందులు ఉన్న రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం అనేది సాహసోపేత నిర్ణయమని రైతుల కోసం చంద్రబాబు వెనకాడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. 25 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారని ప్రతి రైతు పంట కొనుగోలు చేసేందుకు అన్ని మౌలిక సదుపాయాలు, వనరులు సమకూర్చుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రైతు ఆకు కొనుగోలు చేసే వరకు కొనుగోలు కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా కొనుగోలు చేస్తున్నామని ఒక్కరికి న్యాయం చేయడం కోసం వంద మందిని ఇబ్బంది పెట్టలేనని... రాజకీయాలకు తావు లేకుండా ప్రతి రైతు సహకరించాలని కోరారు. రైతులు అధైర్య పడవద్దని ఉన్న పంట మొత్తం కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని రాబోయే రోజుల్లో ఎవ్వరు కూడా బర్లీ సాగు చేయవద్దని సూచించారు. కంపెనీలు అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేయాలని చివరకు తాను చెప్పిన పంట సాగు చేయవద్దని చెప్పారు. రాజకీయ స్వార్థం కోసం రైతులను గందరగోళపరిచే ప్రకటనలు వార్తలు ప్రచురించొద్దని హితో పలికారు. రాబందుల్లా ఓ రాజకీయ పార్టీ స్వార్థం కోసం పత్రికను అడ్డంపెట్టి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం మానుకోవాలన్నారు. జనంతో తిరిగే వ్యక్తినని పారిపోయే రకం కాదని ఒక పట్టుదలతో పద్ధతి ప్రకారం ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా ప్రజల కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. వైసిపి హయాంలో మార్కెట్లో శనగలు కొనుగోలు చేసి డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఎవరిదో చూసుకోవాలన్నారు. ప్రతి పొగాకు కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా రైతులకు సేవ చేయాలని తలంపుతో ఐదు పదివేలు ఖర్చు పెట్టుకుని భోజనం సైతం పెడుతున్నట్లు వెల్లడించారు. ఇకనైనా పిచ్చి రాతలు మానుకొని రైతులకు ధైర్యం చెప్పేలా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు కొనసాగించేందుకు... ప్రస్తుతం కొనుగోలు చేసిన ఉత్పత్తులను సెంట్రల్ గోడౌన్ కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు కొనుగోలు చేయని ప్రాంతాల రైతుల ఉత్పత్తులను గుళ్ళపల్లి చిలకలూరిపేట మేదరమెట్ల కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి పంట ఉత్పత్తులను విక్రయించాలన్నారు. నిబంధనల మేరకు పంటను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మార్క్ఫెడ్ డిఎం కరుణశ్రీ, సుబ్రహ్మణ్యం, ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షుడు నాయిడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పెన్ పవర్ ప్రకాశం**

# కె.పి.ఐ పై పర్యవేక్షణ ఉంచాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

ప్రభుత్వం నిర్దేశించిన కె.పి.ఐ ( కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) పై జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సమగ్రంగా పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఆయా అంశాలలో పురోగతిని తాను కూడా ప్రతివారం సమీక్షిస్తానని చెప్పారు. కె.పి.ఐ. లక్ష్యాలు - పురోగతిపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మన రాష్ట్రం కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర - 2047 పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఇందుకు ప్రధానంగా దృష్టి సారించాల్సిన అంశాలను గుర్తించి వీటిలో పురోగతి కోసం కె.పి.ఐ లను ప్రభుత్వం ఎంచుకున్నట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే వీటి కోసం లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుంచి రాష్ట్రస్థాయిలో అన్ని శాఖల ఉన్నతాధికారులకు వీటిని తెలియజేస్తారని, అనంతరం అక్కడ నుంచి జిల్లాలలోని ఉన్నతాధికారులకు శాఖల వారీగా ఇవి వస్తాయని, వీటిని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా లక్ష్యాలను కాలానుగుణంగా ( పీరియాడికల్ ) చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసేలా చూడాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు చేస్తున్న పనులు, సాధిస్తున్న పురోగతిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్ లో రియల్ టైములో ఈ వివరాలు కనిపిస్తూ ఉంటాయి అన్నారు. వీటి ఆధారంగానే ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కె.పి.ఐ.ల పై అవగాహన పెంచుకొని, వాటి పురోగతిపై జిల్లాస్థాయి అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు.

**ఫైళ్ళు సైతం ...:** పరిపాలనలో సాంకేతిక వినియోగానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం, ఇందులో భాగంగా శాఖల వారీగా ఆయా కార్యాలయాలకు సంబంధించిన జీవోలు, సర్క్యులర్లు, ఇతర కీలక ఫైళ్లను కూడా ఆన్లైన్లో పొందుపరిచేలా చర్యలు చేపట్టిందని కలెక్టర్ చెప్పారు. వీటిని వెబ్ సైటులో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొండపి నియోజకవర్గంలో

# రోడ్లకు మహర్దశ

*- రూ. 34 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి*

*- కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డా.స్వామి*



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

కొండపి నియోజకవర్గంలోని పలు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... పాలేరు వాగుపై ముప్పాళ్ల, పైడిపాడు రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ.28 కోట్లు, టంగుటూరు - పాకల రోడ్డుకు రూ.6 కోట్లు మొత్తం రూ.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు మంత్రి స్వామి తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 4 ఏళ్లలో కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి స్వామి పేర్కొన్నారు. అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# 90 మందికి కంటి పరీక్షలు

**పొన్నలూరు పెన్ పవర్ జులై 25**

మండలంలోని వెంకుపాలెం గ్రామంలో శుక్రవారం తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఒంగోలు రాయల్ హాస్పిటల్ వారు 90 మందికి వైద్య పరీక్షలు చేసి 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమలో వైద్య అధికారులు డాక్టర్ గడ్డం జగదీష్ బాబు, మన్నెం నాగసుధామని, పావులూరి హర్షిత, సిహెచ్ అమిత , జి కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.



# పేదరికం లేని సమాజమే పి4 లక్ష్యం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్ర సచివాలయం నుంచి

కలెక్టర్లు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులతో వర్చువల్ గా సమావేశం




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పి-4 కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులతో వర్చువల్ గా సమావేశమై పీ4 కార్యక్రమం పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా న అయామ్ ఏ మార్గదర్శి క్యాప్షన్తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాల సాధికారతే ప్రభుత్వం లక్ష్యమన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసివచ్చి పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఆ



ప్రాంతానికే చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్టు 10లోపు పూర్తిచేయాలి. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని, కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, డిఆర్ఓ చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, సిపిఓ స్వరూప రాణి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిఆర్డీఏ, డ్వామా పిడి లు నారాయణ, జోసెఫ్ కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పై కూటమి ప్రభుత్వం కాలయాపన...

### మీడియా సమావేశంలో వైసిపి నాయకులు...



**కార్పొరేషన్ ఒంగోల్ పెన్ పవర్ జూలై 25**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫీజు రియాంబర్స్ మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నారు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి ఆరోపించారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు అనే కారణంతో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు,ఈ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఇంజనీర్లు,డాక్టర్లు అయ్యారని తెలిపారు,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేయకుండా విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఇబ్బందులు పెడుతున్నారు అని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి,కేవీ.ప్రసాద్,రోండా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వి.బైలు అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో అడవిదుప్పికి గాయాలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని వి.బైలు ప్రాంతంలో కుక్కల దాడికి ఓ అడవి దుప్పి గాయాల పాలైన విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని పొలాల్లో తిరుగుతున్న దుప్పిపై స్థానికంగా సంచరిస్తున్న మూక కుక్కలు తరుముకుంటుండగా పొలాల్లో పని చేసుకుంటున్న రైతులు గమనించి కుక్కలను తరిమి అడవి దుప్పిని కాపాడారు. ఈలోపే దుప్పికి పొట్ట కింద తీవ్ర గాయాలయ్యాయి. రైతులు అడవిదుప్పిని గ్రామంలోనికి తీసుకువచ్చి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు ఫారెస్ట్ అధికారులు పశువైద్యాధికారి షేక్ మునీర్ కు సమాచారం అందించి గాయపడిన దుప్పికి చికిత్స చేయించారు దుప్పి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు అనంతరం గ్రామస్తుల సహకారంతో టాక్టరులో అడవి దుప్పిని అడవిలోకి తీసుకొని వెళ్లి ఫారెస్ట్ అధికారులు వదిలి వేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జగన్నాథ వెంకటేశ్వర్లు, ఎఫ్.బి.ఓ లు కేశవరావు, భారతి, మాజీ సర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య, ఫారెస్ట్ సిబ్బంది మాధవ, మాల్యాద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్సీ, భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా సీఎంఓ ఎం.పెంచలయ్య



**గుడ్లూరు, పెన్ పవర్, జులై25**

జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైసింగ్ ఆఫీసర్ (సీఎంఓ) ఎం.పెంచలయ్య మండల కేంద్రములో ఉన్న ఎమ్.ఆర్.సీని మరియు ఎంఆర్సీ క్యాంపస్ లో ఉన్న భవిత సెంటర్ ను శుక్రవారం తనిఖీ చేశారు. భవిత కేంద్రములో ఉన్న పిల్లల యొక్క వివరాలు మరియు వారికి జరుగుతున్న కార్యక్రమాల వివరాలు పరిశీలించి, ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. భవిత సెంటర్ నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి అందుతున్న మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎంఈఓ లు కె.శ్రీనివాసులు, ఎం.గోవర్ధన్ మరియు భవిత సెంటర్ ఉపాధ్యాయులు డీ.శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్య బాధితుడికి మాజీ ఎమ్మెల్యే కదిరి 25 వేలు సహాయం

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

గుండె సంభందిత వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలుడు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు 25 వేలు ఆర్థిక సహాయం అందించారు వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన బచ్చలి రామకృష్ణ ,ప్రసూన ల కుమారుడు హిమణేష్ కృష్ణ కుమార్ 10 వ తరగతి చదువుతున్నాడు .ప్రస్తుతం గుండె సంభందిత వ్యాధితో బెంగుళూరు లోని నారాయణ హృదయాలయ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు .ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేదని సహాయం చేయాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు దృష్టికి తీసుకెళ్లారు .వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం శుక్రవారం బాలుడి తల్లితండ్రుల బ్యాంకు ఖాతాకు 25 వేలు నగదు పంపించారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వం

### - ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం ఐఆర్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పిఆర్సి కమిటీని నియమిస్తామని, పెండింగ్ డి ఎ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు వాటిని కూడా అమలు చేయలేదని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఒంగోలు నగరంలోని జిల్లా రెవిన్యూ అసోసియేషన్ భవన ఆధునీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెవిన్యూ ఉద్యోగులు పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలు పెచ్చులూడిపోయి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం నూతన భవనాలకు అనుమతులు ఇవ్వలేదని వెంటనే నూతన భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. కనీసం ఆఫీసుకు అవసరమయ్యే మెటీరియల్ కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, కొత్తగా ఉద్యోగులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఏపీ అమరావతి జేఏసీ పక్షాన, రెవిన్యూ అసోసియేషన్ పక్షాన గత ఏడు నెలలుగా ప్రభుత్వాలకు అనేక విజ్ఞప్తులు చేశామని అయినా ప్రభుత్వంలో మాత్రం స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఉద్యోగుల హామీలను వెంటనే అమలు చేయాలని నాలుగు డి.ఏ.లు పెండింగ్లో ఉన్నప్పటికీ రెండు డీ.ఏ లు అయినా సరే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలిశెట్టి దామోదర్ రావు, ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ అలానే చేబ్రోలు కృష్ణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ జనకుల శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ ఏపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు, జిల్లా సెక్రెటరీ రామచంద్రుని వాసుదేవరావు, ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీజేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ జయలక్ష్మి, కలెక్టరేట్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస రావు, ఒంగోలు డివిజన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏవి రవిశంకర్, ఎన్ వెంకట భార్గవ, రాజేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ, పి ఆర్ ఎస్ శర్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎస్ రామనారాయణ రెడ్డి, ఈసీ మెంబర్స్ డి వెంకటేశ్వర్ రెడ్డి, వై. ప్రశాంత్ నాయుడు, కలెక్టరేట్ సెక్రటరీ బి. రాజశేఖర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి టి రవి,ఏపీ అమరావతి ఉమెన్ వింగ్.. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## భైరవకోనను సందర్శించిన జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాలరావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవకోన భైరవేశ్వరస్వామి ఆలయం ను జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాలరావు సందర్శించారు ఆలయ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రగతిని, జల ప్రాంతంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు అనంతరం దుర్గామాత అమ్మవారిని, భైరవేశ్వర స్వామి, సంగమేశ్వర స్వామి ఆలయాలలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వచనలు చేసి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పర్యవేక్షించి ఆలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి అభివృద్ధి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, భక్తులకు భద్రత స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు భక్తులు, పర్యాటకులకు సౌకర్యాలను మెరుగుపరచాలని, ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు విలువైన సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ ఆలయ కార్య నిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండబోయినపల్లి లో రీసర్వే పై ఆర్.ఓ.ఆర్ గ్రామ సభ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రీసర్వేపై ఆర్. ఓ.ఆర్ రెవిన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ గంగిరెడ్డి తెలిపారు మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో రెవిన్యూ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ పరిధిలో గతంలో రీసర్వే జరిగిందని, రీ సర్వే సమయంలో రైతులు సమస్యలను తెలుసుకునుటకు,రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరి చేయుటకు ఆర్.ఓ.ఆర్ గ్రామ సభను నిర్వహించామని అన్నారు. రీ సర్వేలో నష్టపోయిన రైతులెవరైనా అర్జీ ద్వారా ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం రెవిన్యూ అధికారులు రైతుల ద్వారా అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ప్రధానంగా జాయింట్ ఎల్పీ నెంబర్లు జారీపై సమస్యలను, భూమిఆన్లైన్ కొరకు, గ్రామానికి స్మశాన వాటిక సౌకర్యం



కల్పించాలని, వివిధ భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ గ్రామ సభలో అధికారులు ప్రజల వినతులను శ్రద్ధగా విని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ఓబుల్ పతి, అడ్వకేట్ బొర్రాజు శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**

జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

## పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస





**పొదిలి, పెన్ పవర్, జూలై 25**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస నియమితులయ్యారు ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పొదిలి లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులై, పదవి బాధ్యతలను స్వీకరించిన ఇమాంస ను వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వి రవిశంకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది డాక్టర్ ఇమాంస ను పూల బొకే అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రోడ్ల శ్రీను, శ్రీదేవి లు ఇమాంసను శాలువతో సత్కరించి, తమ అభినందనలు తెలియజేశారు.

## ఉపకులపతిని అభినందించిన ఏపీ ఎల్ టి నాయకులు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డివిఆర్ మూర్తి అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం కలవడం జరిగింది. వారి పదవీ కాలం ఏడాది పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ నాయకులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ జాన్ జాయింట్ సెక్రటరీ సాయి రాజేష్ అసోసియేషన్ క్రియాశీలక సభ్యులు చిరంజీవి బ్రహ్మయ్య సీనియర్ లెక్చరర్స్ సీతారామాంజనేయులు, రామస్వామి, మహేశ్వర చారి, రాజారెడ్డి మొదలగు ఏపీ ఎల్ టి ప్రతినిధులు పాల్గొని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్బిఎన్ఆర్ఎం ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖాధికారులు

## పాఠశాల రికార్డులు ,రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం తనిఖీ.







**కొమరోలు పెన్ పవర్ జూలై 25**

కొమరోలు పట్టణంలోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఎయిడెడ్ పాఠశాలలను శుక్రవారం కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటరత్నం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థుల హాజరు ,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, పాఠశాలకు సంబంధించిన రికార్డులను, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన తోపాటు నైతిక విలువలు ,క్రమశిక్షణ, దేశభక్తి తదితర వాటిని కూడా బోధించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ వారి సూచనలు సలహాలు కూడా పాటిస్తూ ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వము నిర్ణయించిన మెనూ ప్రకారం సుచీ ,రుచి గల నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్మాస్టర్ బంధువుల వెంకటసుబ్బారెడ్డి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఇద్దరు సీఆర్ఎంటీ లకు ఘన సత్కారం



**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 25**

గుడ్లూరు మండలం నందు మొత్తం స్కూల్స్ ను నాలుగు క్లస్టర్స్ గా విభజన చేయడం జరిగిందని, ఈ నాలుగు క్లస్టర్స్ కు నలుగురు సీఆర్ఎంటీ లు ఉన్నారు. ఈ మధ్యన జరిగిన సీఆర్ఎంటీ ( క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ ) యొక్క ట్రాన్స్ఫర్ నందు ఇద్దరు సీఆర్ఎంటీలు ట్రాన్స్ఫర్ అయ్యారు. వీరిలో బసిరెడ్డి పాలెం కాంప్లెక్స్ సీఆర్ఎంటీ పీ.పురుషోత్తం పెద్దపవని కాంప్లెక్స్ కి, తెట్టు కాంప్లెక్స్ సీఆర్ఎంటీ యు.కోటేశ్వరరావు కావలి కాంప్లెక్స్ కి బదిలీ అయ్యారు. బదిలీ అయిన సీఆర్ఎంటీ లకు స్థానిక ఎం.ఆర్.సీ గుడ్లూరు నందు వారి సేవలను గుర్తు చేసుకొంటూ, ఎంఈఓ లు శ్రీనివాసరావు, గోవర్ధన్ లు మరియు ఎం.ఆర్.సీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## చింతపూడిలో పీ -4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపిక



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 25**

మండలంలోని చింతపూడి గ్రామపంచాయతీ పీ -4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపిక గ్రామసభను గురువారం పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి వారికి మార్గదర్శకులుగా దత్తత తీసుకొని ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు లబ్ధి, మరియు ఇతర సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామములోని పేదరిక కుటుంబాలను గుర్తించి మార్గదర్శకులను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ సరోజమ్మ వసంత కుమార్, టిడిపి నాయకులు పసుపులేటి గురు కృష్ణ, వీరాంజనేయులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముక్తాపురం గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ

**కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ**



**కొమరోలు పెన్ పవర్ జూలై 25**

కొమరోలు మండలం ముత్తాపురం గ్రామపంచాయతీలోని బసువుపల్లె, వెన్నంపల్లి తదితర గ్రామాలలో శుక్రవారం కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది .ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ ముక్తాపురం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అందుకు ప్రజల నుంచి సానుకూలమైన స్పందన లభించడంతో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .రాబోవు నాలుగు సంవత్సరాలలో కూడా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు కృషి చేస్తున్నారని భూమిని వెంకటేశ్వర్లు యాదవ్ వివరించారు. కావున ప్రజలు కూడా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, కూటమి ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముక్తాపురం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి

**తెలుగుదేశం నాయకులు మీగడ ఈశ్వరరెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, జూలై 25**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పదంలో నడుస్తుందని మండల తెలుగుదేశం నాయకులు మీగడ ఈశ్వర రెడ్డి అన్నారు శుక్రవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని బూత్ నెంబర్ 23 పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పేద బలహీన బడుగు వర్గాల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు జరుగుతున్నాయి అన్నారు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన చెప్పారు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అక్కడి ఇంటింటికి తిరిగి వివరించారు అలాగే ఆయా పథకాలకు సంబంధించిన కరపత్రాలను కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్లతో రైతులకు సమయం ఆదా

**డి ఆర్ డి ఏ పిడి నారాయణ**




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 25**

డ్రోన్ల ద్వారా పంటలకు పురుగుమందులు చల్లడం ద్వారా రైతు ఆరోగ్యంతో పాటు సమయం ఆదవుతుందని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం భాగ్యనగర్ లోని వెలుగు కార్యాలయం నందు నాలుగు జిల్లాల నమో డ్రోన్ లబ్ధిదారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఈ పథకం కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా పది లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను అందజేయడం జరుగుతుందని అందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఎనిమిది లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో అందుతుందని తెలిపారు. మిగిలిన రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుడు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. గతేడాది డ్రోన్లు తీసుకున్నవారు సుమారు లక్ష రూపాయలు వరకు సంపాదించడం జరిగింది అన్నారు. 2025 26 సంవత్సరానికి 21 మంది లబ్ధిదారులు ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కోరమండల్ ఫెర్టిలైజర్స్ టెక్నికల్ ఇన్స్ట్రక్టర్ అందు పాల్గొని వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ఎల్ హెచ్ డి దానం, ఏపిఎం ఫాన్స్ జే నారాయణ, లబ్ధిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ టు ఒంగోలు

***గంజాయి విక్రయిస్తు, చైన్ స్నాచర్ ముఠా అరెస్ట్***

***14.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం***

***ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు***

115

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**



నగరంలో గంజాయి సేవిస్తు, విక్రయిస్తూ , చైన్ స్నాచింగ్ దొంగతనాలకి పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు తెలిపారు . వారి వద్ద నుండి 30 వేల రూపాయల విలువైన కేజిన్నర గంజాయి, 14 లక్షల 50 వేల రూపాయల విలువైన 145 గ్రాముల బరువు గల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.

**ముద్దాయిలు వీరే....**

గుంజి నరసింహారావు సోమరాజుపల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, బొంతల గోపాలకృష్ణ, విరాట్ నగర్, ఒంగోలు.ఎనుగంటి కార్తిక్ ,రాజీవ్ నగర్, పాలకేంద్రం, పెర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం. షేక్ అల్తాఫ్ ఇస్లాం పేట, ఒంగోలు మోట నవీన్,జయప్రకాశ్ కాలని, ఒంగోలు. ఆవులమంద అంకబాబు ఎండ్లూరు గ్రామం, సంతనూతలపాడు మండలం. ఎకా%ళి%బరం నరేంద్ర,మహేంద్ర నగర్ 1 వ లైన్, ఒంగోలు.తన్నీరు అఖిల్ వెంకటేశ్వరనగర్, ఒంగోలు. కుందురు ప్రవీణ్ సుజాత నగర్ 2 వ లైన్, ఒంగోలు,షేక్ కృపా రావు, వడ్డి పాలెం, ఒంగోలు, ముద్దాయిలు నేరం చేసిన విధానము.... ఈ కేసులో ఎ 1 ముద్దాయి అయిన గుంజి నరసింహారావు గంజాయి కి అలవాటు పడి ఒరిస్సాకి చెందిన గంజాయి విక్రయదారులు మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి అనువారితో పరిచయం చేసుకొన్నా డు. ముద్దాయి కొద్ది మొత్తంలో గంజాయి తీసుకుని వచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఒంగోలులో అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయి అనే ఆశతో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులకు వెళ్లి అక్కడ మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి వద్ద నుంచి గంజాయిని ఒక్కొ కేజీ 2000 రూపాయలు చొప్పున కొనుగోలు చేశాడు. గంజాయి తీసుకొని వచ్చేటప్పుడు కొద్ది దూరం రైలులో, కొద్ది దూరం బస్సులో ప్రయాణిస్తూ ఒంగోలు చేరుకునేవాడు. కొనుగోలు చేసిన గంజాయిని ఇంటిలో చిన్నచిన్న పొట్లాలుగా చేసి, నగరంలోని కాలేజీ ల దగ్గర ఎవరైనా విద్యార్థులు అడిగితే వారికి ఒక్కొక్క ప్యాకెట్ 300 రూపాయల నుండి నుంచి 500 రూపాయ ల మధ్యలో అమ్ముకొని, వచ్చిన డబ్బులతో నా యొక్క జల్సా లు ఖర్చులకి వాడుకునేవాడు. ఈ క్రమంలోనే నరశింహారావుకి గోపాల కృష్ణ, అల్తాఫ్ లు పరిచయం అయ్యారు. వారు కూడా కూడా గంజాయి తాగుతారు మరియు అమ్ముతారు. నరసింహ తెచ్చిన గంజాయిలో గోపాల కృష్ణ,అల్తాఫ్ కి కూడ కొంత ఇవ్వగా వారు గంజాయిని చిన్న చిన్న ప్యాకేట్లుగా చేసి అమ్మేవారు. అల్తాఫ్ కార్ మెకానిక్ షాప్ దగ్గర కి వెళ్ళినప్పుడు అక్కడ వీరు ముగ్గురం మరియు అల్తాఫ్ స్నేహితులు అయిన ఎనుగంటి కార్తిక్, మోట నవీన్, ఆవులమంద అంకబాబు, ఎకంబరం నరేంద్ర, కుందురు ప్రవీణ్, తన్నీరు అఖిల్,షేక్ కృపా రావులము గంజాయు తాగుతుంటారు . వీరికి కూడా గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా వారు వాటిని అమ్మేవారు. వచ్చిన లాభాన్ని అంతా పంచుకునే వాళ్ళు. సుమారు ఒక నరశింహని మిగతా ముద్దాయిలు గంజాయి కావాలని అడుగగా నరశింహ వైజాగ్ వెళ్లి అక్కడ నుంచి ఆంధ్ర ఒరిస్సా బార్డర్ కి వెళ్లి, అక్కడ మిలన్ దాస్, శంకర్ పవేకర్, హడి ల వద్ద 1 ౨ కేజీ ల గంజాయి కొనుగోలు చేసి,దానిని కొద్ది ఒంగోలులోని నరశింహ ఇంటికి తీసుకువచ్చి తన ఇంట్లో దాచి పెట్టాడు. శుక్రవారం నరశింహ మిగతా ముద్దాయిలతో కలసి గంజాయి పంచుకోవటానికి రాగ ఒంగోలు మండలంలో ముక్తి నూతలపాడు గ్రామ శివారున, ధరణి వెంచేర్ తీసుకొని రాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1 ౨ కేజీ ల గంజాయి ని మరియ షేక్ క్రుపారావు అనే ముద్దాయి ఆడవారి మేడల్లో చైన్ దొంగతనాలు చేసే ముద్దాయిగా గుర్తించి అతని వద్ద నుండి 145 గ్రాముల బంగారు వస్తువులని స్వాదినపర్చుకున్నారు. ఈ కేసులో నరశింహ కి గంజాయి సరఫరా చేసిన ఓడిశాకు చెందిన ఐదుగురు పరారిలో ఉన్నట్లు వారిని త్వరలో పట్టుకొంటామని తెలిపారు.

**అభినందన...**

ఈ కేసులో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు తాలుకా సి ఐ , టి విజయ కృష్ణ, ఒంగోలు టు టౌన్ సీఐ యం.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా ఎస్సై ఫిరోజ్, సీసీస్ సిబ్బంది బాలాంజనేయులు, కానిస్టేబుల్స్ అంజిబాబు, రఘు, రవికుమార్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రశ్నించే తత్వం అలవర్చు కోవాలి

**- డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వం అలవర్చుకుంటే ఉత్తమ భవిష్యత్తుతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవరుస్తాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు అన్నారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చిగురుపాటి చిన్నాజి , ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేటీసీ పాపారాయుడు విద్యా కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు తమ గోల్ సెట్టింగ్ ఎలా చేసుకోవాలి, భవిష్యత్తులో మంచి మార్పుతో స్మార్ట్ గా ఎలా చదవాలి అనే అంశాల మీద చర్చాగోష్టి నిర్వహించారు. కూల్ డ్రింక్స్ తాగటం వల్ల కలిగేటటువంటి అనర్ధాలు గురించి, వివిధ మార్కెట్లో దొరికేటటువంటి తినుబండారాలు వాటి దుష్పరిణామాలు గురించి అవి వాడకుండా ఇంట్లో చక్కగా తల్లిదండ్రులతో తయారు చేసేటటువంటి ఆహార పదార్థాలు తింటే వారి ఆరోగ్యం చక్కగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ప్రయోగపూర్వకంగా ఉల్లిగడ్డ, జామకాయ , ఆపిల్, క్యారెట్ ఇవి నీటిలో మునిగితే ఏమవుతుంది చూపించి నిరూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో 8, 9 ,10 తరగతి విద్యార్థులు సుమారుగా 150 మంది పాల్గొని కార్యక్రమం మొత్తం ఆశాంతం ఆలకించి వారు భవిష్యత్తులో ఉపయోగించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పార్వతి శాంతి, జన విజ్ఞాన వేదిక నాయకులు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించండి

- రెండు వర్గాలు వినతిపత్రాలు అందజేత





**తర్లుపాడు పెన్ పవర్ జూలై 25**

తర్లుపాడు మండల పరిధిలోని స్థానిక ఎస్సీ కాలనీలో నీటి కోసం ఇరువర్గాల వారు మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే కూటమి ప్రభుత్వానికి సంబంధించిన కొంతమంది నాయకులు ఎస్సీ కాలనీ కి చేరుకొని అక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి డైరెక్ట్ గా తమ పల్లెకు నీటి సరఫరా కు సపరేటు పైపులైను కావాలని కోరారు. ఆ విధంగా చేస్తేనే మాకు నీటు ఎద్దడి తగ్గుతుందని మా వాడకు చెందిన కొంతమంది మండల పరిషత్ ఈపిఓ ఆర్ డి సుకుమార్ కు విన్నవించుకున్నారు. ఇదేవిధంగా మా వాడకు సంబంధించిన కొంతమంది తమకు గత నాలుగు సంవత్సరాల నుంచి నీటి ఎద్దడితో పోరాడుతున్నామని తమకసలు చాలా తక్కువ మోతాదులో నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే తమ వాడకు నీరు అందుతుందని ఈ విధంగా ఇప్పుడు క్రింద పాలేనికి సంబంధించిన నాయకులు కొంతమంది వచ్చి మా వాడ కి పైపులైన్ మధ్యలో వాల్వు బిగిస్తే తమకు నీటి సరఫరా పూర్తిగా తగ్గుతుందని అన్నారు. దిగువ ఉన్న వాడకు మాత్రమే నీటి సరఫరా అవుతుందని ఈ విధంగా చేయడం వల్ల తమ వాడ వాసులు పూర్తిగా నీటి ఎద్దడికి గురి అవుతారని పేర్కొన్నారు. రెండు వర్గాల వారు మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన ఈ పి ఓ ఆర్ డి సుకుమార్ కు వినతిపత్రం ద్వారా తమ గోడు వినిపించారు.

## మత్స్య సంపదను పెంచేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

జిల్లాలో 2025-26 సంవత్సరానికి స్వర్ణఆంధ్ర ట 2047 లో భాగంగా మత్స్య సంపదను పెంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన మత్స్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, బిసి కార్పొరేషన్ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి లక్ష్యాలను సాధించడానికి

**ఎంజిఎన్ఆర్ఈజిఎస్**

కింద గుర్తించబడిన అన్ని ప్రజా నీటి వనరులలో క్యాప్టివ్ సీడ్ నర్సరీలను ఏర్పాటు చేయడానికి మత్స్య శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు నిర్దేశించిన పథకాల లక్ష్య సాధనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బిసి కార్పొరేషన్ అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జెడి శ్రీనివాస రావు, డిఆర్డిఎ, డ్వామా పిడి లు నారాయణ, జోసెఫ్ కుమార్, బిసి కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల విమర్శ - రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ఊబిలోకి నెట్టారు

సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం వైపు -ఏపీకి అప్పు ఇవ్వొద్దంటూ వైసీపీ నేతల మెయిల్స్

కోటి 60 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం -145 మందికి 85 లక్షల సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

డ్వాక్రా మహిళలకు నాలుగు కోట్ల రుణాలు అందజేత -దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు అందజేత

అగ్రికల్చర్ డ్రోను ప్రారంభించిన మంత్రి పయ్యావుల -వెలుగు ఆధ్వర్యంలో పెరటి తోట విత్తనాలు పంపిణీ

రాష్ట్రాన్ని కుక్కలు చించిన విస్తరలా చేసిన జగన్ -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు













**రిపోర్టర్ మార్టూరు, పెన్ పవర్ జూలై 25**

వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నాడని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు అన్నారు. శుక్రవారం పర్చూరు మండలంలోని పర్చూరు నాగులపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. తొలుత పర్చూరు వై జంక్షన్ లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి, ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పర్చూరు బొమ్మల కూడలి లో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పర్చూరు నగరంలోని నెహ్రూ కాలనీలో,నాగులపాలెం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరాతీశారు. కూటమి ప్రభుత్వం ఏడాదికాలంగా చేసిన సంక్షేమ పథకాలపై కరపత్రాన్ని ఇంటింటికి మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్చూరులో కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, నాగులపాలెంలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు.అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని నాలుగు కోట్ల రూపాయల శ్రీనిధి చెక్కులను స్వయం సహాయ సంఘాలకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 145 మందికి 85 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను భాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అగ్రికల్చర్ డ్రోన్ మంత్రి పయ్యావుల,ఎమ్మెల్యే ఏలూరి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి 10 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ఓర్వలేని జగన్ తన వైసిపి మూకలతో రాష్ట్రానికి అప్పులు ఇవ్వద్దంటూ బ్యాంకర్స్ కు రెండు వందల ఈ మెయిల్ పెట్టించారని మండిపడ్డారు. బుద్ధి జ్ఞానం ఉన్న వాళు ళ ఎవరు ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని చూడరని మండిపడ్డారు. ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని కుట్రలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాసిరకం మద్యం అమ్మి 3500 కోట్ల రూపాయల ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నాడన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ...జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టుపట్టాయన్నారు. 15 ఏళ్లు రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తర్ల చేశారని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత ప్రజలు సీఎం చంద్రబాబుపై పెడితే ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తే కీలక బాధ్యత మంత్రి పయ్యావులపై చంద్రబాబు ఉంచారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. స్పష్టమైన అవగాహన ముందు చూపు కలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు జరపటం కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పేందుకు నిదర్శనం అన్నారు. 35 ఏళ్లుగా క్రియాశీలక





రాజకీయాల్లో మంత్రి పయ్యావుల కీలక భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయి సమస్యల నుంచి అంతర్జాతీయ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాలలో నూతన పంథాలో ఐకానిక్ గా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో మైకు పట్టుకుంటే అసెంబ్లీ వణికి పోయేది.. అధికారంలో మైక్ పట్టుకుంటే అపోజిషన్ మాట్లాడే అవకాశం లేకుండా అన్ని అంశాలపై స్పష్టత బాధ్యతతో చెప్పగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి పయ్యావుల అన్నారు. అనంతరం పర్చూర్ మార్కెట్ యార్డ్ లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో పొగాకు కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. బయ్యర్లను కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. చివర రైతు ఆకు వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, వైస్ చైర్మన్ శంకర శెట్టి చిరంజీవి,మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు, తిరుమల శెట్టి శ్రీహరి, పొద వీరయ్య,



నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు ఆర్డిఓ గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబుకే సాధ్యం

## డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 25**

సీఎం చంద్రబాబు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టిందని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్పురంలో బూత్ నెంబర్ 81, 84 లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమమును నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి, గ్రామంలో చేసిన అభివృద్ధి, చేయాల్సిన ప్రగతిపై ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం ప్రజల సమస్యలను



అడిగి తెలుసుకున్నారు మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం ఇచ్చిందని, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, పేదల ఆకలి తీర్చుటకు అన్న క్యాంటీన్లు, వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేలు సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఇస్తున్నారని తెలిపారు త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం త్వరలో ప్రారంభిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఎన్. సి.మాలకొండయ్య, పోకల మాల్యాద్రి, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, షేకు ఖాజావలి, మోహన్ రావు, బత్తుల శ్రీనివాసులు, బి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమరోలు గ్రామపంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలు పంపిణీ

**కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,తదితర నేతలు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ.**





**కొమరోలు పెన్ పవర్ జూలై 25**

దిగ్విజయంగా తొలి సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో ,కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కొమరోలు గ్రామపంచాయతీ లోని హనుమంతరాయుని పల్లె, పురుషోత్తముని పల్లె తదితర గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున్ రెడ్డి తదితర నేతలు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ పరిపాలన సాగిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. 2029 సంవత్సరంలో కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోనికి రావాలని ప్రజలు కోరుతున్నారని, ఆ మేరకు ప్రజలలో మంచి స్పందన కనిపిస్తుందని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు ,ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హనుమంతరాయనపల్లి పురుషోత్తముని పల్లె గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**తర్లుపాడు పెన్ పవర్ జులై 25**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి తర్లుపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గతంలో హాస్పటల్లో అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. సీఎం సహాయనిది చెక్కులు పొందిన వారిలో తర్లుపాడు గ్రామానికి చెందిన బొప్పరాజు లింగమ్మ కు 65,000 రూపాయలు ,తర్లుపాడు గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ కు 42,324 రూపాయలు, రాగసముద్రం గ్రామానికి చెందిన సంపతి చిన్న రాజయ్య కు 40,392 రూపాయలు, చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోటపాటి జ్యోతింజలి కి 41,222 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారికట్లలో ఘోర రోడ్డు ప్రమాదం

**దంపతులకు తీవ్ర గాయాలు**

**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 25**




కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల జంక్షన్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రంగా గాయాలయ్యాయి.నంద్యాల-ఒంగోలు రాష్ట్ర రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు చిన్నారికట్ల గ్రామానికి చెందిన సోము సుబ్బారెడ్డి,సుశీల దంపతులు తమ పొలాల్లో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై రోడ్డు మీదికి వస్తుండగా ఒంగోలు వైపు నుంచి గిద్దలూరు వెళ్తున్న కెనరా బ్యాంక్‌కు చెందిన క్యాష్ పికప్ వాహనం వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.ఈ ఘటనలో దంపతులిద్దరికీ తీవ్రగాయాలయ్యి రోడ్డుపై చల్లా చదురుగా పడిపోయారు.తలతో పాటు శరీరంలో అనేక భాగాల్లో గాయాలు కావడంతో స్థానికులు అప్రమత్తమై వెంటనే 108 ద్వారా బాధితులను పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం సుబ్బారెడ్డి,సుశీలను ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేసారు.





## పాఠశాలకు బీరువా, నోటు పుస్తకాలు పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, జూలై 25**

మండలంలోని విక్కిరాల పేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉన్న విద్యార్థులకు 5,000 రూపాయల విలువగల నోట్ బుక్స్, కం బాక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎలెజర్స్, ఒక జత చెప్పులు, పాఠశాలకు రూ. 10,000 విలువగల బీరువాను బహుకరించారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ కు5,000 విలువగల టేబుల్,చాపలు, పిల్లలకి చిన్న కుర్చీలు, కూడా పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గుండాబత్తిన పెద్దకోటయ్య, నాగమ్మ ఆధ్వర్యంలో వారి కుమారులు గుండా బత్తిన కొండలరావు, గుండబత్తిన శ్రీనివాసులు, గుండా బత్తిన మార్కండేయులు, ఏజీఎం డెవలపర్స్ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మా తరఫున ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా ఆదుకోవడానికి మేము ముందు ఉంటాము అని పాఠశాల అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ప్రభుత్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. మన ఊరు పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బడే సాహెబ్, అంగన్వాడి కందుకూరు సూపర్వైజర్ నీలాంబరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రావినూతల సాల్మన్,,గ్రామ పెద్దలు ఈసా చెంచు రాములు , గుండా బత్తిన నరసింహ, పిడమర్తి అబ్రహం లింకన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అరివేముల లో పీ-4 బంగారు కుటుంబాలు ఎంపిక

**గ్రామసభలో పాల్గొన్న డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

పేదరిక కుటుంబాలను ఆర్థికంగా వివిధ రూపాలలో సహాయయం అందించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పీ-బంగారు కుటుంబం కార్యక్రమంను ప్రవేశపెట్టిందని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు మండలంలోని అరివేముల గ్రామంలో పీ -4 బంగారు కుటుంబం గ్రామసభను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రీ హరి బాబు నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలన చేపట్టుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పీ -4 బంగారు కుటుంబం కార్యక్రమం ద్వారా పేదలను గుర్తించి గ్రామాలల్లో పేదరికం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసిందన్నారు ప్రతి ఒక్కరూ మార్గదర్శకులు నిలిచి పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చేయూతనిచ్చి, జీవనోపాధి, విద్య, ఆరోగ్య సేవలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు బంగారు కుటుంబాల ఎంపికలో ఎలాంటి లోపాలు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీహరిబాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో 108 మంది పేదలను ప్రభుత్వం గుర్తించడం జరిగిందన్నారు గ్రామ సభలో గ్రామస్తులకు జాబితాను చదివి వినిపించారు. జాబితాలో ఆర్థికంగా ఉన్నవారిని గుర్తించి తెలియజేయాలని కోరారు. పంచాయతీ పరిధిలో పేదరికంలో గల కుటుంబాలు జాబితాలో లేని పేర్లను గుర్తించి నమోదు చేసుకోవచ్చునని తెలిపారు పీ -4 బంగారు కుటుంబం కార్యక్రమంను గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు, నాయకులు కలిసి బంగారు కుటుంబాల లబ్ధిదారులను ఎంపిక చేసి మార్గదర్శకులుగా దత్తత తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురిని దత్తత తీసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చావా చంద్రశేఖర్, కామనబోయిన వెంకటస్వామి, సుబ్బారెడ్డి, కలిశెట్టి సత్యం, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కైపు వెంకటకృష్ణా రెడ్డి



**దర్శి జూలై 25 పెన్ పవర్ :**

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అసంఘటత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ నిధుల రాకపోవడం విషయం అలాగే గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు జీతాలు లేక వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యల మీద అలాగే చీమకుర్తి గ్రానైట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు త్వరలో తిరుపతి శ్రీ సిటీలో కార్మికుల గురించి జరపబోయే కార్యక్రమాల గురించి దర్శి నియోజకవర్గం లో రైతుల సమస్యల సమస్యలపై మరువు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి చర్చించారు. ముఖ్యంగా దర్శి నియోజకవర్గ దొనకొండ ప్రభుత్వ భూముల, దర్శి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మొగిలగుండ ఆగిపోవిన నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

## పరిమితికి మించి లోడు వేస్తే చర్యలు

**రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శివరాంప్రసాద్**



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 25**

కమర్షియల్ వాహనాల్లో పరిమితికి మించి లోడ్ వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎన్. శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసూళ్ల కోసం నిర్వహించిన లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాల్లో 80 శాతం పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. అలాంటి వాహనాలు రోడ్డుపై తనిఖీల్లో కనిపించినట్లయితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి పత్రత నియమాలను పాటించాలని అలా పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, మార్కాపురం ఆర్టీవో వై. శ్రీ చందన, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## కోవిలంపాడు సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి చెక్ పవర్ తిరిగి పునరుద్ధరించినట్లు జిల్లా పంచాయతీ అధికారుల సృష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి తెలిపారు ఇటీవల పంచాయతీలో అవినీతి జరిగిందని ఫిర్యాదుల మేరకు అధికారులు విచారించి చెక్ పవర్ రద్దు చేశారు ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు విచారణకు హాజరుకావాలని కోరారు విచారణకు హాజరై పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు జమ ఖర్చులు తెలియజేసినట్లు సర్పంచ్ తెలిపారు జిల్లా పంచాయితీ అధికారులు పరిశీలించి విచారణ తర్వాత చెక్ పవర్ సంతకం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను, నిధులు వినియోగం పై నిర్ణయాలను కేటాయిస్తూ సి ఎస్ పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, సబ్ ట్రెజరీ అధికారి, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

# మోసం చేయుటలో పెద్దన్న చంద్రబాబు

## ప్రశాంతి కాలనీ మహిళల ఆవేదన

## మాకు వద్దంటే వద్దు ఈ పరిపాలన





**కందుకూరు పెన్ పవర్, జూలై 25**

పట్టణంలోని 24వవార్డ్ లో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ మోసాలను తెలియజేశారు .24వ వార్డు ప్రశాంతి కాలనీలో శుక్రవారం బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టోలో హామీలను అమలు చేయకుండా చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక్కొక్క కుటుంబం ఎంత నష్టపోయిందో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మోసం చేయుటలో చంద్రబాబు నాయుడు పెద్దన్నని ప్రతి గడపలో మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను నమ్మి మోసపోయామని మరొక్కసారి ఇటువంటి పరిపాలన వద్దంటే వద్దని బల్ల గుద్ది చెబుతున్నారు సంవత్సరం పూర్తిఅయినా ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ఇస్తానన్న1500 ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి వచ్చి రేషన్ ఇచ్చే పథకాన్ని తీసివేసి అన్యాయం చేశారని బాధపడ్డారు కందుకూరు పట్టణంలోని ప్రశాంతి కాలనీలో జరిగిన కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడం అని ఇచ్చిన పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని నాయకులు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ గణేశం.గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, గేరా.మనోహర్,తలపనేని గోపి, పల్నాటి చెన్నయ్య, కూరపాటి వెంకట్రామిరెడ్డి, యడ్ల మాధవరెడ్డి,షేక్ రహీం, జిల్లెలమూడి కోటేశ్వరరావు, సంగా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన

**కందుకూరు పెన్ పవర్, జూలై 25**

కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టీ వీ యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో పట్టణం లోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రహదారి భద్రతపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఓ టి వి యన్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు రహదారి భద్రతపై అవగాహన కలిగిఉండవలెనని రహదారి భద్రత అంటే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాటించాల్సిన నియమాలు, సూచనలు అని, అదేవిధంగా విద్యార్థులు నిబంధనలను పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని నిబంధనలు పాటించకపోవడమే అందుకు కారణమని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసం గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మోటర్ కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహన తనిఖీ అధికారి జె. అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ప్రమాదాలు జరగటానికి గల పలు కారణాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సరైన భద్రత చర్యలు పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఘనంగా తగ్గించవచ్చని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవడం అనేది చాలా మంచి ఉద్దేశమని ప్రతి ఒక్కరు కూడా విద్యార్థి దశ నుండే రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలు నివారణ తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, రవాణా శాఖ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ కె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం -మంత్రి పార్థసారథి

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు













**కందుకూరు పెన్ పవర్, జూలై 25 :**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 95 శాతానికి పైగా అమలు చేశామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో మంత్రి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యే నాగేశ్వరరావు తో కలిసి మంత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమారు పది లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో తమ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా సరిచేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళు





తుందన్నారు. ప్రతి ఇంట్లో కూడా తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం అవుతుందని చెప్పారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1623 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అన్నదాతలకు చెల్లించిందని చెప్పారు. మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామన్నారు. ఇది రైతులు పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమచేసి ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండింటిని దృష్టిలో ఉంచుకొని సుపరిపాలన చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులను గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో చెరగని ముద్ర సిపిఐ పోరాటాలు





**కందుకూరు పెన్ పవర్, జూలై 25**

100 సంవత్సరాల ప్రయాణంలో సిపిఐ ఎన్నో పోరాట విజయాలు సాధించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ నాలుగవ మహాసభ శుక్రవారం కందుకూరులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారం కోసం వెంపర్లాడకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేనని వెంకయ్య తెలిపారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారుకూతలు కూసే ఊహనా నాయకులు ప్రజలను వంచించటమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే చరిత్ర ఒక్క సీపీఐ కి మాత్రమే ఉందని చెప్పారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ కొన్ని పార్టీలు దిగజారుడు రాజకీయం చేస్తున్నాయని అన్నారు. ముందెన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి మోడీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో 110 లక్షల కోట్ల అప్పు చేసిన అప్పుల వీరుడుగా గణతికెక్కారని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆయన ఏజెంట్ గిరి చేస్తున్నారని అన్నారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్న రీతిలో రాష్ట్రంలో కూటమిపాలన ఉందని విమర్శించారు. బాబు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ జగన్ పాలన బాబు పాలన రెండు ఒకే తానులో ముక్కలేనన్నారు. ప్రజా వ్యతిరేక పాలనలో ఇద్దరు ఘనులేనన్నారు. బాబు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన బాబు లోకేష్ ఈనాడు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టు సాధన సోమశిల ఉత్తర కాలువ నిర్మాణం సిపిఐ పోరాట ఫలితమేనని అంకయ్య అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ పి4 పథకంతో బాబు ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంపై జగన్ కి నమ్మకం లేదని అన్నారు. కరేడు భూములు 8500 ఎకరాలు ఇండోసోల్ కంపెనీకి ఇవ్వడం ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కరేడు భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించడం లేదంటూ గ్రామసభలో ఏకగ్రీవంగా తెగేసి చెప్పిన తీర్మానం అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. సభ ప్రారంభంలో సిపిఐ సీనియర్ నాయకులు డి ఆదినారాయణ జండా ఎగరవేశారు. సభ ప్రారంభంలో మృతవీరులకు సంతాపం తెలిపారు. సభకి అధ్యక్ష వర్గంగా పి బాలకోటయ్య వై ఆనందమోహన్ బొజ్జ చంద్రమోహన్ లు వ్యవహరించారు. సభలో ఎస్టియు రాష్ట్ర మాజీ నాయకులు ఆదినారాయణ కావలి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నాగరాజు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు మెండ శైలజ ఓలేటి కల్పన ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్ దాసరి వెంకట్రావు సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్ ఎన్ నరసయ్య ఎన్ రామారావు ఏఐటియుసి అధ్యక్షులు కే మురళి పి కోటేశ్వరరావు ఎం లక్ష్మీనారాయణ బి బాల బ్రహ్మాచారి ఉప్పుటూరి మాధవరావు కే రామూర్తి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సిపిఐ కార్యాలయం నుండి పామూరు బస్టాండ్ మహాసభ ప్రాంగణం వరకు డప్పులతో ప్రదర్శన నిర్వహించారు.

# బోధన విద్యార్థులకు సులభతరంగా ఉండాలి





**కందుకూరు పెన్ పవర్, జూలై 25:**

భవిత కేంద్రాలలోని విద్యార్థులు సులభంగా ఆకలింపు చేసుకునేలా బోధన చేయాలని సమగ్ర శిక్ష సహిత విద్య జిల్లా సమన్వయ కర్త, సీఎంఓ కె పెంచలయ్య సూచించారు. పట్టణంలోని ఇస్కాలవారివీధి మోడల్ ప్రైమరీ పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని స్థానిక ఎంఈఓ కె. సుబ్బారెడ్డి తో కలిసి శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవితా కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్లును వారు పరిశీలించారు. అనంతరం భవితా కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారికి భవిత కేంద్రంలో అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందాయా లేదా అన్న అంశాన్ని పరిశీలించారు. భవిత కేంద్రంలోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భవితా కేంద్రంలోని సిబ్బందికి సూచించారు. అలాగే ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి. కోటేశ్వరరావు, ఐఈఆర్టీ ఆర్. కోటేశ్వరరావు, సీఆర్ఎంటి ఎం. వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వాటర్ క్యాన్స్ పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 25**

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ(8341221414) కందుకూరు వారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు, దాతల సహకారంతో గత రెండు రోజులుగా కళవళ్ళ, వెంకటాద్రిపాలెం,మదన గోపాలపురం, ఓగూరు ఆది ఆంధ్ర కాలనీ, శ్రీరంగరాజపురం గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్ లను అందజేశారు.ఈ సందర్భంగా గుర్రం అల్లూరయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కూలింగ్ వాటర్ క్యాన్లు,అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న రవ్వా శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# బైక్ దొంగల ముఠా గుట్టు రట్టు -ఎస్పీ సతీష్ కుమార్

పెన్ పవర్, గుంటూరు, జులై 25

51ద్విచక్ర వాహనాల స్వాధీనం చేసుకున్న పోలీసులు 9మంది నిందితులను గుర్తించిన పోలీసులు,7గురు అదుపులోకి తీసుకున్న సిబ్బంది.నిందితులలో4గురికి మాదకద్రవ్యాలు కేసులలో ముద్దాయిలుగా గుర్తింపు. వాహనాలు దొంగతనం చేసిన వాహనాలను విడిభాగాలుగా తీసి అమ్మకం చేస్తున్న ముఠా. 16సం.ల నుంచి20 సం.. వయసు ఉన్న యువత దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా. బాపట్ల,గుంటూరు జిల్లాకు చెందిన నిందితులు ఉండటం గమనార్హం.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## గ్రామ సింహాలకు జనం బెంబేలు

నంది రాజుపాలెం గ్రామంలో వీధి వీధినా గ్రామ సింహాలు ప్రభుత్వ పాఠశాల ఎదురు గ్రామ సింహాల విన్యాసం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు





బెల్లంకొండ జులై 25 పెన్ పవర్

బెల్లంకొండ మండలం నందిరాజుపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఎదురు గుంపులు గుంపులుగా గ్రామ సింహాలు గ్రామ ప్రజలను భయానికి గురిచేస్తున్నాయి అటుగా వ్యవసాయానికి వెళుతున్న రైతులపై పాఠశాల వెళుతున్న విద్యార్థులపై దాడి చేస్తాయని భయంతో ప్రజలు మరొక దారి నుంచి వెళ్లడం అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ గ్రామ సింహాల బెడదను తొలగించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన పిల్లి కోటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 25

చిలకలూరిపేట: మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటేశ్వరరావు (కోటి), మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటి ని ప్రత్తిపాటి పుల్లారావు మరియు వివిధ హోదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, పిల్లి కోటి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని తెలిపారు.

గతంలో ఒక్కఛాన్స్ అన్నోళ్లను నమ్మి.. నరకం అనుభవించారు. ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వానికి...

# నాయకుడికి అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- పేదలు ఆర్థికంగా బలపడాలంటే సుదీర్ఘకాలం చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలి :ప్రత్తిపాటి.
- అమరావతి.. పోలవరం పూర్తిచేసి.. ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు తపన పడుతుంటే, జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడు : ప్రత్తిపాటి.
- ప్రజల సంతోషాన్ని సహించలేని జగన్, తన అవినీతిమీడియాలో ప్రభుత్వంపై, పథకాలపై బురద జల్లుతున్నాడు : ప్రత్తిపాటి.







చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 25:

చిలకలూరిపేట: చంద్రబాబు అనుభవం.. అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు**

ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్ ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**జగన్ వెయ్యి పింఛన్ ఐదేళ్లు పెంచితే.. చంద్రబాబు ఒకేసారి పెంచి, మాట నిలబెట్టుకున్నారు**

ఒక్క సాతులూరులోనే నెలకు రూ.47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ప్రత్తిపాటి... రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్టేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నర్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధ, బయ్యన శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

## విద్యార్థుల, తల్లిదండ్రులకు ఆందోళన వద్దు
## త్వరలోనే మిగిలిన సొమ్ము జమ -రాచకొండ లక్ష్మయ్య





పెన్ పవర్, గుంటూరు, జులై 25

వచ్చే ఫేక్ న్యూస్ నమ్మొద్దు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లో 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న షెడ్యూల్డ్ కుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి. రాష్ట్రంలో 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ 1,2 సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 3.93 లక్షల మంది ఉన్నారు. తల్లికి వందనం పథకంలో వీరికి సంబంధించి కొంత వాటాను కేంద్రం భరిస్తుంది. ఆ సొమ్ము బ్యాంక్ లింకేజి అయిన విద్యార్థులు/తల్లి దండ్రుల అకౌంట్ లో మరో 20రోజుల్లో జమ అవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి ఆర్థిక వెసలుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటగిరీలోని విద్యార్థులకు తమ వాటా నిధులు రూ.382.66 కోట్లు జమ చేసింది.ఈ కారణంగా 9, 10 తరగతులు చదివే ఎస్సీ డే-స్కాలర్ విద్యార్థులకు సంబంధించి వారి తల్లి బ్యాంకు ఖాతాకు రూ.10,900/- , హాస్టల్ విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాకు రూ.8,800/- చొప్పున జమ చేయడం జరిగింది. అదేవిధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు రూ.5,200/- నుండి రూ.10,972/- వరకు నేరుగా విద్యార్థుల సొంత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడింది. రాష్ట్రప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ప్రకటించిన విధంగా మిగిలిన సొమ్ము కేంద్ర ప్రభుత్వం రాబోయే 20 రోజుల్లోపు తల్లులు/విద్యార్థుల ఆధార్-లింక్డ్ బ్యాంక్ ఖాతాలకు నేరుగా జమ చేస్తుంది. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం

- కారంపూడిలో ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి. శ్రీధర్ తో కలిసి పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జనార్దన్ రెడ్డి
- అభివృద్దే లక్ష్యంగా కారంపూడిలో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం
- రాష్ట్ర మంత్రికి భారీ గజమాలలు, హారతులతో స్వాగతం పలికిన కారంపూడి మండల టీడీపీ నాయకులు, మహిళ కార్యకర్తలు







పెన్ పవర్ కారంపూడి జులై 26

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అన్నీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని ఏపీ రోడ్లు, భవనాల మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి అన్నారు . శుక్రవారం కారంపూడి మండలంలో ఆయన పర్యటించారు. నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి, పల్నాడు జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి. శ్రీధర్ బాబులకు కారంపూడి కూటమి పార్టీ నాయకులు , కార్యకర్తలు, మహిళలు పూలు, పండ్లతో కూడిన గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎస్సీ కాలనీలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాలనీలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందిస్తున్న సంక్షేమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. అనంతరం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో రూ. 20 లక్షల నిధుల వ్యయంతో బీసీ కమ్యూనిటీ హాల్, మరో రూ. 20 లక్షల నిధులతో ముస్లిం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పథంలో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందని, దేశం మొత్తం ఏపీలో జరుగుతున్న అభివృద్ధి వైపు చూస్తుందని వివరించారు. వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి విషయంలో అత్యంత దయనీయస్థితిలో ఉన్న మాచర్ల నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఎంతో చేయూతను అందిస్తున్నారన్నారు ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాటుపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజారంజక పాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి. శ్రీధర్ పేర్కొన్నారు. కారంపూడి చేరుకున్న మంత్రి జనార్దన్ రెడ్డి కార్యక్రమనికి ముందుగా అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి. అంజయ్య, టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి. పుల్లయ్య, కారంపూడి మండల టీడీపీ అధ్యక్షులు గోళ్లా. సురేష్ యాదవ్, చప్పిడి. రాము, మునుగోటి. సత్యం, బోల్నేడి. శ్రీను, కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షులు బొమ్మిన. శేషగిరి, మాజీ అధ్యక్షులు కటికల. బాలకృష్ణ, కారంపూడి సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్, వైస్ ఎంపీపి గాడిపత్రి. రమాదేవి పూర్ణయ్య, మాజీ వైస్ ఎంపీపి కర్నా. సైదారావు, సీనియర్ టీడీపీ నాయకులు ఉన్నం. లక్ష్మీనారాయణ, మహిళ అధ్యక్షురాలు కాటంరెడ్డి. నాగలక్ష్మి, జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా. రామాంజనేయులు, మైనారిటీ నాయకులు తండా. మస్తాన్ జానీ, మాజీ ఎంపీపి నాగుల్ నాయక్, ఎస్పీఆర్ కృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేసానుపల్లి. కృష్ణ, సొసైటీ అధ్యక్షులు నాగరపు. రామకృష్ణ, బీజేపీ నాయకులు శెట్టి. హనుమంతరావు, జక్కా. వీరయ్య, మిరియాల. వెంకటేశ్వర్లు, మండల బీసీ నాయకులు బాలవెంకటేశ్వర్లు, కాల్వ. పేరయ్య, శివ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాదల. శ్రీహరి తదితర టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాను రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదాం

**రోడ్లపై తిరిగే పశువుల్ని క్యాటిల్ షెడ్లకు తరలించాలి**

**రైతు బజార్లలో సదుపాయాలు కల్పించాలి**

**వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర**





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 25**

రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దిశా నిర్దేశం చేశారు. మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రైతుబజార్లలో సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. రైతు బజార్లకు విస్తృతమైన ప్రచారం కల్పించాలని సూచించారు. మరోవైపు రోడ్లపై పశువుల సంచారాన్ని నిర్మూలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరం మేరకు క్యాటిల్ షెడ్లకు పశువుల్ని తరలించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. రోడ్లపై తిరిగే పశువుల రైతులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో, మార్కెటింగ్ ఏడీతో చర్చించారు. పథకం అమలు, మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు. పి4 కార్యక్రమం అమలులో జిల్లాను రోల్ మోడల్ గా మార్చాలని, అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

# పీఎం జనజాతీయ వికాస్ మిషన్ అమలులో ఆంధ్రప్రదేశ్ ఉత్తమం

**గిరిజన అభివృద్ధిపై లోక్‌సభలో ప్రశ్నించిన టీడీపీ ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 25**

ప్రధాన్ మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ ( పి ఎం జె వి ఎం ) అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ఉత్తమ ప్రదర్శన చేస్తున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ విషయం నరసరావుపేట ఎంపీ, టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీ కృష్ణదేవరాయలు లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రిత్వ శాఖ లిఖితపూర్వక సమాధానంగా తెలిపింది. 2018%--%19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.709.50 లక్షల నిధులు మంజూరయ్యాయని, 115 హాట్ బజార్లు, ఒక నిల్వ సదుపాయం, ఒక అదనపు మౌలిక వసతిని ఏర్పాటుచేసినట్టు మంత్రిత్వ శాఖ వివరించింది. ఈ మౌలిక సదుపాయాల ద్వారా గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌ను బలోపేతం చేయడంతో పాటు విలువ చైన్ లకు చేరువయ్యే అవకాశాలను కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు. 2023%--%25 కాలంలో రాష్ట్రంలో ఎనిమిది గిరిజన కళాకారుల మేళాలను నిర్వహించడం ద్వారా గిరిజన సంపదకు, కళలకు ప్రాచుర్యం కల్పించడంతో పాటు, వారి జీవనోపాధి మెరుగుపడిందని తెలిపారు. ఈ మేళాలు కళాకారులకు మార్కెట్ లభ్యతను పెంచడంలో కీలకంగా నిలిచాయని చెప్పారు. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు: 1,372 ఆధునిక హాట్ బజార్లు, 639 నిల్వ సదుపాయాలు, 22 అదనపు మౌలిక వసతులు మంజూరయ్యాయని వివరించారు. అలాగే ట్రైఫెడ్ %జి%నిర్వహించిన ప్రచార కార్యక్రమాల కింద 2023%--%24లో 61 కళామేళాలు, 20 ప్రదర్శనలు నిర్వహించగా, 2023%--%25లో ఇప్పటివరకు 18 మేళాలు, 30 ప్రదర్శనలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ, గిరిజన సముదాయాల అభివృద్ధి కోసం ప్రధాన్ మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ ఎంతో దోహదపడుతోంది. నిధుల సమయోచిత వినియోగం, సమర్థవంతమైన పర్యవేక్షణ, మరియు నిరంతర మద్దతు ద్వారా గిరిజనుల సాంఘిక-ఆర్థిక స్థితి మరింత మెరుగవుతుంది, అని అన్నారు. అలాగే కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ట్రైఫెడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల విద్యపైనే కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**453 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్ల పంపిణీ**

**డిసెంబర్ నాటికి 10,000 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణి ఏర్పాటు చేస్తాం**








**పెన్ పవర్, జులై 25, అద్దంకి**

కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి లోకేష్ పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 104 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను అయన పంపిణీ చేశారు. అనంతరం మక్కెనవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 349 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. 6వ తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న మొత్తం 453 మంది విద్యార్థులకు సైకిళ్లను అందించిన అనంతరం కొమ్మాలపాడు పాఠశాల ఆవరణలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అద్దంకి నియోజవర్గ పరిధిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న సుమారు 10 వేల మంది విద్యార్థులందరికీ ఈ ఏడాది చివరి నాటికి సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. సైకిళ్లు తొక్కడం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పిన మంత్రి, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ సైకిళ్ల వినియోగం తగ్గిందని గుర్తు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సైకిళ్లను వినియోగించడం వల్ల పాఠశాలకు త్వరగా రావడంతో పాటు శారీరక వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లు అందించిన కార్పొరేట్ కంపెనీ ఉపాధ్యక్షులు రఘురామ్ తో పాటు ఇతర కంపెనీల ప్రతినిధులను మంత్రి రవికుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

**మంచి వాతావరణంలో విద్యార్థులకు మంచి విద్య**

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులందరూ మంచి వాతావరణంలో విద్యనభ్యసించే విధంగా చర్యలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. మంచి భోజనం, మంచి బ్యాగు, నాణ్యమైన పుస్తకాలు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సరఫరా చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలుపైనా బొమ్మలు వేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మలు లేకుండా పార్టీలతో సంబంధం లేకుండా మంత్రి లోకేష్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకున్న వారు ఉన్నా కూడా వారందరికీ నగదు జమ చేశామని చెప్పారు. సాంకేతిక కారణాలతో ఎవరికైనా పథకం అమలు కాకపోయినా వారికి కూడా నగదు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మక్కెనవారి పాలెం పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరమని కొందరు అధ్యాపకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అసంపూర్తి భవనాలను వెంటనే పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరం అయితే నూతన భవనాల నిర్మాణం కూడా చేపడతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం**

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మేజరు, మైనరు కాల్వలను కూడా శుభ్రం చేసామని, పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. పూడికతీత పనులకు ఇంకా అవసరమైతే సొంత మిషన్లు పంపిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన గ్రామాల రైతులు సంప్రదించాలని కోరారు. గతేడాది కూడా ఇదే విధంగా సొంత మిషన్లతో కాలువల పూడికతీత పనులు పూర్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు కూడా 20వేల రూపాయలు ఆర్థిక భరోసా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అయన వివరించారు.

**46 మంది లబ్ధిదారలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 మంది లబ్ధిదారులకు చెక్కులను, ఎల్ఓసీలను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. మక్కెనవారిపాలెం గ్రామంలో 30 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలప్రోలు రమేష్, మాజీ జడ్ పి టి సి చింతా రామారావు, సర్పంచ్ దారా సుజాత, అట్లా పెద్ద వెంకటరెడ్డి, తెళ్ళ శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు,మక్కెన జగదీష్,గోరంట్ల యల్లమంద, గూడల వెలుగొండ రాయుడు,వయ్యాకంటి మస్తాన్ వలి( హుక్ ),షేక్ భాషా, కూటమి నేతలతో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా గ్యాలరీ పాయింట్ నిర్మాణానికి శంకుస్థాపన ఎస్పీ సతీష్ కుమార్





**పెన్ పవర్, గుంటూరు, జులై.25**

సమాజంలోని సమస్యలను పోలీస్ వారి దృష్టికి తీసుకువచ్చు తద్వారా శాంతి భద్రతలను పరిరక్షించడంలో మీడియా వారి ప్రమేయాన్ని మెరుగుపర్చడానికీ గుంటూరు జిల్లా పోలీస్ విభాగం చేస్తున్న ఈ ప్రయత్నంలో .వి ఐ టి. ఏపీ. విశ్వవిద్యాలయం. భాగస్వామ్యం అవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ప్రజాప్రయోజన కార్యక్రమానికి మద్దతుగా ముందుకు వచ్చిన వి ఐ టి. ఏపీ. విశ్వవిద్యాలయానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గ్రీవెన్స్ సెల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా తెలియజేసే అవకాశం పొందుతారు. అలాగే, మీడియా గ్యాలరీ పోలీస్ శాఖకు ప్రజలతో సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయడంలో సహాయపడుతుంది" అని తెలిపారు. సామాజిక బాధ్యత అనేది మా విశ్వవిద్యాలయ దృక్పథంలో ఒక ముఖ్య భాగం. ప్రజలతో నేరుగా సంబంధాలు పెంచుకునే గుంటూరు పోలీస్ శాఖ ప్రయత్నాలకు మేము తోడ్పడుతున్నందుకు గర్వంగా ఉంది. ఈ అవకాశాన్ని కల్పించినందుకు మా ఛాన్సలర్. డా. జి. విశ్వనాథన్ కి మరియు వైస్ ప్రెసిడెంట్ జడా. జి.వి. సెల్వం. కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పోలీస్ శాఖ మరియు ప్రజల మధ్య ఉన్న బంధాన్ని బలోపేతం చేసే ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం మా విశ్వవిద్యాలయానికి గర్వకారణం. ఇది ప్రజా సేవా మౌలిక వసతులను మెరుగుపరచడాన్ని ప్రతిబింబిస్తుంది. మా ఛాన్సలర్. డా. జి. విశ్వనాథన్. మరియు వైస్ ప్రెసిడెంట్ .డా. జి.వి. సెల్వం. మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిర్మాణ పనులు వచ్చే కొన్ని నెలల్లో పూర్తి చేయబడే అవకాశం ఉంది. అనంతరం ఈ నూతన సదుపాయాలు గుంటూరు జిల్లాలో ప్రజలకు సేవలందించనున్నాయి. ఈ నిర్మాణం ఎస్పీ చేసిన వినతి మేరకు వి ఐ టి. ఏపీ. విశ్వవిద్యాలయం తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) లో భాగంగా చేపడుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్, గుంటూరు జిల్లా సుప్రీంటెండెంట్ ఆఫ్ పోలీస్, డా. ఎస్.వి. కోటారెడ్డి , వైస్ చాన్సలర్, మరియు డా. జగదీష్ చంద్ర , రిజిస్ట్రార్ వి ఐ టి. ఏపీ. విశ్వవిద్యాలయం,శ్రీ హనుమంతు - అదనపు ఎస్పీ (ఏ. ఆర్) ఎస్పీ కార్యాలయ సిబ్బంది, జి. దయానంద్ , చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, వి ఐ టి. ఏపీ. మూర్తి -అసిస్టెంట్ డైరెక్టర్ గుప్తా. ఇంజనీర్ . ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ . వి ఐ టి. ఏపీ. హాజరయ్యారు.

# ఆర్టీసీ సంస్థను బలోపేతం చేస్తాం మంత్రి రాంప్రసాద్ రెడ్డి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 25**

రాష్ట్రంలో ఏ.పి.ఎస్. ఆర్.టి.సి సంస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటామని రాష్ట్రరవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపోను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్న అతిపెద్ద సంస్థ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ సంస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బాపట్ల బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బాపట్ల బస్టాండ్ లో టాయిలెట్ కాంప్లెక్స్ ను నిర్మించడానికి అలాగే సిమెంట్ రహదారులను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. బాపట్ల డిపోకు త్వరలో కొత్త బస్సులను కేటాయిస్తామని మంత్రి చెప్పారు. బాపట్ల నుండి తిరుపతి, శ్రీశైలం బెంగళూరు ప్రాంతాలకు ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు నైట్ ఎలవేన్స్ 20 రూపాయల నుండి 130 రూపాయలకు పెంచామని ఆయన చెప్పారు. ఆర్టీసీ కార్గో సేవలను ఇంటింటికీ డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రం నుండి దర్శనీయ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల సూర్యలంక తీరంకు ప్రతి శని, ఆదివారం పర్యాట కులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నందు న వారి సౌకర్యం కోసం బాపట్ల పట్టణం నుండి సూర్యలంక తీరం వరకు బస్సు సౌకర్యాము ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల డిపోలో టాయిలెట్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బాపట్ల బస్ డిపో అభివృద్ధికి చర్యలు తీసు కోవాల్సిందిగా మంత్రిని కోరారు. బాపట్ల డిపోకు ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయ వలసిందిగా మంత్రిని కోరారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు మంజూరు చేయవల సిందిగా శాసన సభ్యులు మంత్రిని కోరారు. బాపట్ల డిపోలో ఉత్తమ సేవలందించిన 7 గురు సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లారెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్, జిల్లా ప్రజా రవాణా రవాణా అధికారి డి. సామ్రాజ్యం, బాపట్ల డిపో మేనేజర్ పి.శ్రీమన్నా రాయణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ప్రత్యేక పూజలు

**ప్రారంభమైన శ్రావణ మాస పూజలు**



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 25**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రావణ మాస తొలి రోజు తూనుగుంట్ల ఈశ్వర్-ఆల్వార్ హారిక దంపతుల శుక్రవారం కమిటీ ప్రధాన నిర్వాహకురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రీ చక్రమే అమ్మని శ్రీ చక్ర నిలయ అంటారు. కంచి కామాక్షమ్మ తామస గుణముతో కాళికా రూపంగా ఆ రాజ్యంలో బలి కోరేదన్నారు. అది పాండ్య దేశపు రాజ్యం పరిపాలించే రాజుకి చాలా బాధ కలిగింది. అమ్మ ఏరోజుకారోజు ఎంతమందినో బలి కోరుతుంది. ఏం చేయాలో తెలియలేదు, సమయంలో ఆదిశంకరులు దేశ పర్యటన చేస్తూ ఆ రాజ్యానికి వచ్చారు, రాజును కలిశారు .ఈ రాత్రి ఇక్కడే ఉంటానన్నారు శంకరులు,అలా అయితే మా అంతపురంలో మీకు నివాసం ఏర్పాటు చేస్తామన్నారు రాజు. సన్యాసి ఇక్కడ నిద్రించకూడదు నేను అమ్మవారి ఆలయంలో నిద్రిస్తాను అన్నారు. రాజు భయపడ్డాడు. కానీ ఆలయంలో ధ్యానములో నిమగ్నమై ఉన్నాడు. ఆదిశంకరులు. అమ్మ అర్ధరాత్రి తన గర్భాలయం నుంచి బయటకు వచ్చి ఆదిశంకరుని చూసింది. శంకరుని తేజస్సు ఆదిశంకరాచార్యుల ప్రవేశించి. అపురూపమైన తేజస్సు కలిగిందన్నారు. అమ్మకి ఆదిశంకర్లకు సంభాషణ జరిగింది. ఇరువురు పాచికలు ఆట ఆడుతారు. అమ్మని పొగిడి కీర్తించి శ్రీ చక్రంలో నిలయమ య్యేలాగా చేసి అమ్మని బయటికి రాకుండా భక్తుల్ని సంహరించకుండా చేసిన మహనీయుడు ఆదిశంకరాచార్య లన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి, హేమలత,బూరెల ధనలక్ష్మి,స్వరూప రాణి,హేమ పద్మ, పాలకుర్తి నిర్మల, మద్దుల నలిని, తూనుగుంట్ల కన్యాకుమారి,శ్రీవాణి, బొమ్మిశెట్టి వాణి మరియు కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ వెంకట మురళిని కలిసిన చేరుకుపల్లి మండలం కి చెందిన యానాదులు

**చేరుకుపల్లి, పెన్ పవర్ జులై 25**

పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ వెంకట మురళిని కలిసిన చేరుకుపల్లి మండలం కి చెందిన యానాదులు తమకు ఇళ్ల స్థలాలు, పక్క గృహాలు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. చెరుకుపల్లి మండలం కావూరు, చెరుకుపల్లి,రాజోలు గ్రామాలలో యానాదులకు ఆధార్, రేషన్, జాబ్ కార్డులు లేకపోవటం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నారని యానాదులు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అర్జీ అందజేశారు. జిల్లాలో ఎక్కువ సంఖ్యలో యనాదులకు ఇళ్ల స్థలాలు లేవు,ఉన్న ఇళ్ళు కట్టుకునే స్తోమత లేదనన్నారు. ప్రభుత్వం ఇళ్ళు కట్టించి ఇచ్చే విధంగా అవకాశం కల్పించాలన్నారు. యనాదులకు జీవనధారం అయినా చేపల వేట కాలువలలో చేసుకోవడానికి అగ్ర కులస్థులు ఇబ్బంది పెడుతున్నారని వారిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యానాదుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు అధికారులకి అదేశాలు జారిచేశారు.



# డెడ్ బాడ్ డోర్ డెలవరీ కేసు.. ఎమ్మెల్సీ అనంతబాబుకు మరో షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుకు మరో షాక్ తగిలింది. అనంత బాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసును మరో మారు విచారించాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని ఎమ్మెల్సీ వేసిన పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో డ్రైవర్ హత్య కేసుపై సిట్ విచారణకు ఉన్నత న్యాయస్థానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లైంది. 2022లో జరిగిన హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అప్పట్లో అరెస్టు అయిన అనంతబాబు ప్రస్తుతం బెయిలుపై ఉన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైవర్ హత్య కేసుపై మళ్లీ సమగ్ర విచారణకు నిర్ణయించింది. దీనిపై కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్ పై విచారణ జరిపిన రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు సానుకూలంగా స్పందించింది. డ్రైవర్ హత్య కేసుపై సిట్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 90 రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అనంతబాబు బెయిలు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పుపై ఆందోళన చెందిన అనంతబాబు స్టే ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.అయితే రాజమండ్రి కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఫలితంగా ఎమ్మెల్సీ అనంతబాబు మరోమారు విచారణ ఎదుర్కోనున్నారు. గత ప్రభుత్వంలో ఈ హత్యోదంతం చోటుచేసుకోగా, బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భావిస్తోంది. డ్రైవర్ హత్యపై పున:విచారణ చేపడతామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ మేరకు హతుడి తల్లి ఫిర్యాదుతో కేసును రీ ఓపెన్ చేసేందుకు చట్టబద్ధమైన చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామం వైసీపీకి రాజకీయంగా ఇరకాటమే అంటున్నారు. హత్యోదంతం వెలుగుచూసిన వెంటనే వైసీపీ నుంచి అనంతబాబును సస్పెండ్ చేశారు. అయితే కొన్నాళ్లకే ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. దీంతో అనంతబాబుపై ఉన్న కేసు వైసీపీని రాజకీయంగా డామేజ్ చేసిందనే విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కేసును మళ్లీ విచారించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై వైసీపీ స్పందన ఎలా ఉండబోతోందో చూడాల్సివుంది.

# భూమనకు మరో ఉచ్చు.. ఏం జరిగింది?




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నాయకుడు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం.. ఇప్పటికే రెండు కేసులు పెట్టింది. హిందూ ధర్మాన్ని ఆయన రెచ్చగొడుతున్నారని, తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లేలా చేస్తున్నారని ఒక కేసు పెట్టింది. తర్వాత.. అలిపిరిలోని గోశాలలో గోవులు చచ్చిపోతున్నాయనిరెండు మాసాల కిందట భూమన యాగీ చేశారు. దీనిపై అధికారులు తక్షణమే వివరణ ఇచ్చారు. అప్పట్లో మరో కేసు నమోదైంది. గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని కేసు పెట్టారు.

ఇక, ఇప్పుడు రెవన్యూ అధికారులు రంగంలోకి దిగారు. భూమనకు ఉన్న స్థిరాస్తిలో కొంత భాగం శ్రీకాళహస్తి దేవాలయానికి చెందిన భూములు ఉన్నాయన్నది ప్రధాన ఆరోపణ. ఆయన తిరుపతిలో కొంత భూమిని కొనుగోలు చేశారు. అయితే.. దీనిలో సమీపంలోనే ఉన్న శ్రీకాళహస్తి భూములను కూడా కలుపుకొన్నారని.. తద్వారా.. దేవుడి భూములను కబ్జా చేశారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ అధికారులు మంత్రి అనగాని సత్యప్రసాద్ ముందు పెట్టారు. వీటిపై విచారణ చేయించిన.. మంత్రి.. తాజాగా కేసు నమోదుకు ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాళహస్తి ఆలయానికి చెందిన భూములను భూమన కబ్జా చేశారని నిర్ధారించడంతో ఆయనపై కేసు పెట్టాలని రెవెన్యూ అధి కారులను ఆదేశించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు ఎకరాల స్థలం కబ్జా కు గురైనట్టు గుర్తించామన్నారు. దీని ప్రకారం.. సదరు సర్వే నెంబర్లతో సహా.. భూమన భూమి వివరాలను పోలీసులకు అందించారు. దీనిపై కేసు నమోదు చేయనున్నట్టు తిరుపతి డీఎస్పీ తెలిపారు. అయితే.. ఇది సివిల్ కేసు కావడంతో కోర్టు కేసు నమోదు చేసే విషయంపై ఆలోచన చేస్తున్నామన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ లొల్లి.. రేవంత్ పై మంత్రులు ఢిల్లీలో ఫిర్యాదులు : కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఇష్టానుసారం మాట్లాడితే, ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ 16 మంది పేర్లు బయటపెడతానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అంతేకాదు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్, దుబాయ్, ఢిల్లీలలో ఎక్కడెక్కడ బస చేశారో తనకు అన్నీ తెలుసని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్ల ట్యాపింగ్?**

కౌశిక్ రెడ్డి ఆరోపణల ప్రకారం.. రేవంత్ రెడ్డి ఏకంగా మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ఇవి ఆరోపణలు మాత్రమే కాదని, వాస్తవాలని ఆయన నొక్కి చెప్పారు. “ఇద్దరు మంత్రులు ఈ పొట్టోడిని ఇంకా ఎన్ని రోజులు భరించాలి అని ఫోన్‌లో మాట్లాడుకున్నది రేవంత్ రెడ్డి ట్యాప్ చేసి విన్నాడు” అని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు ఆ ఇద్దరు మంత్రుల్లో ఒకరిని ఇంటికి పిలిపించుకొని, తనను ఎందుకు భరించాలి అనుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారని కూడా ఆయన తెలిపారు.

**మంత్రుల నిరసన, ఢిల్లీలో లొల్లి**

రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మంత్రులు ఆందోళన చెందుతున్నారని, అందుకే కేబినెట్ మీటింగ్‌కు హాజరవ్వకుండా ఢిల్లీలో కూర్చున్నారని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్న తమ ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేస్తున్నాడని మంత్రులు ఢిల్లీలో పెద్ద గొడవ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి తెలిసి రేవంత్ రెడ్డిపై సీరియస్‌గా ఉన్నారని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో వేచి చూడాలి. అధికార పక్షం ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తుందో ఆసక్తికరంగా మారింది.

# నెల్లిమర్లలో కొత్త రచ్చ.. జనసేన వర్సెస్ టీడీపీ.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం మాధవి వ్యవహారం మరోసారి రాజకీయంగా చర్చకు వచ్చింది. గత ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన లోకం మాధవి ఐటీ రంగంలో వ్యాపారస్తురాలన్న విషయం అందరికీ తెలిసిందే. అమెరికా సహా స్విట్జర్లాండ్, దుబాయ్ వంటి దేశాల్లో లోకం మాధవి కుటుంబం ఐటి రంగంలో వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో తరచుగా ఆమె విదేశీ పర్యటనలో ఉంటున్నారు అన్నది జనసేన వర్గాల్లోనే చర్చి నడుస్తోంది. అయితే, స్థానికంగా పనులు మాత్రం ఎవరు చేయాలన్న విషయం ఆమె చెప్పకుండా విదేశాలకు వెళ్లిపోతుండడంతో టిడిపి నాయకులు జోక్యం చేసుకుంటున్నారు.తాజాగా ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమాన్ని నెల్లిమర్ల నియోజకవర్గంలో గత 5 రోజులుగా చేపట్టారు. సహజంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉంది. అయినప్పటికీ గత ఎన్నికల్లో జనసేనకు కేటాయించారు. అప్పట్లోనే రెండు పార్టీల మధ్య వివాదాలు రావడం, వీటిని చంద్రబాబు, నారా లోకేష్ జోక్యం చేసుకుని సరిదిద్దడం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకటికి రెండుసార్లు చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు పార్టీల నాయకుల మధ్య ప్రశాంత వాతావరణ ఏర్పడేలాగా ప్రయత్నాలు అయితే జరిగాయి.

కానీ... ఈ ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. ప్రస్తుతం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నెల్లి మర్ల నియోజకవర్గంలో చేపట్టడంతో లోకం మాధవి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ”నా నియోజకవర్గంలో మీరు ఎలా నిర్వహిస్తారు. ఇది మీ పార్టీ కార్యక్రమం. మాది కాదు.” అంటూ ఆమె స్థానిక టిడిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేయడం.. స్థానికంగా రాజకీయాలను వేడెక్కేలా చేసింది. ఈ విషయంపై మంత్రి అచ్చంనాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.‘మన పార్టీ వాళ్లు కార్యక్రమం నిర్వహిస్తే జనసేన ఎమ్మెల్యే గా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారని, దీనిపై తనకు ఫిర్యాదులు అందాయని’ ఆయన చెప్పుకొచ్చారు. అయితే ఇది అంతర్గత వ్యవహారమని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు సర్ది చెప్పారు. కానీ వాస్తవానికి టిడిపి నాయకులు కొన్ని కొన్ని ప్రాంతాల్లోనే పర్యటించాలని తమ తమ నియోజకవర్గాలకే పరిమితం కావాలని చంద్రబాబు ఎవరికి చెప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని మాత్రమే ఆయన సూచించారు. ఈ క్రమంలోనే జనసేన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదే వివాదానికి దారి తీసింది. మరి భవిష్యత్తులో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయి? అన్నది చూడాలి.

# పోలీసు విచారణకు కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి.. ఏం జరిగిందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని శుక్రవారం పోలీసులు విచారించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అవమానించేలా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యేపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిలు తెచ్చుకున్న ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు సుమారు 3 గంటల పాటు విచారించారు. దాదాపు 40 ప్రశ్నలు అడిగిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి నుంచి లిఖితపూర్వకంగా సమాధానాలు స్వీకరించారు. కొద్దిరోజుల క్రితం కోవూరులోని వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై దారుణ వ్యాఖ్యలు చేసినట్లు వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో ఆయన ఇంటిపై టీడీపీ కార్యకర్తలకు దిగారు. దీంతో మరింత ఆగ్రహం చెందిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే ఆయన వ్యాఖ్యలతో తీవ్రంగా కలత చెందిన ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి అరెస్టుకు ప్రయత్నించారు. అయితే తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షించాలని నిందితుడు ప్రసన్నకుమార్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నిందితుడిపై ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులు నమోదు అవడంతో నోటీసు ఇచ్చి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. దీంతో హైకోర్టు సూచన మేరకు ఈ రోజు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు విచారించారు. అయితే తనపై ఫిర్యాదు చేయడాన్ని ప్రసన్నకుమార్ రెడ్డి తేలిగ్గా తీసుకున్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమన్నారు. ఇలాంటి విషయాల్లో కేసులు పెడితే జైళ్లు, కోర్టులు సరిపోవంటూ వ్యాఖ్యానించారు.

# మనోళ్లే అయినా.. చంద్రబాబుకు ఇబ్బందే ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కాంట్రాక్ట్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెద్ద సమస్య ఎదురయింది. ఇప్పటివరకు రాష్ట్రంలో రహదారులు, తాగునీటి, సాగునీరు ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు టిడిపికి అనుకూలంగా ఉన్నటువంటి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి, వారికి ఇస్తున్నారనేది పెద్ద చర్చ. సరే ఏదైతే ఏమైంది.. ప్రజలకు పనులు కావడం ముఖ్యం. ప్రభుత్వానికి తొందరగా పనులు చేయటం ముఖ్యం. అనే ఈ కాన్సెప్ట్ ని ఎంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తున్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక కీలక ప్రతిపాదన అటు ముఖ్యమంత్రికి, ఇటు కాంట్రాక్టర్లకు కూడా తీవ్ర సంకటంగా మారింది. ఉదాహరణకు ప్రస్తుతం ఉన్న నిబంధనలు, నియమాలను పరిశీలిస్తే ఏదైనా ఒక రహదారిని కాంట్రాక్టర్ నిర్మిస్తే దానిని మూడు సంవత్సరాల పాటు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అంటే ఆ మూడు సంవత్సరాల్లో ఏదైనా లోపాలున్న, ఆ రహదారి పాడైన, ఆ కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. ఈ మూడేళ్ల కాలంలోనే ప్రభుత్వం అతనికి చెల్లించాల్సినటువంటి మొత్తాన్ని చెల్లించేస్తుంది.

అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి కొత్త నిబంధన ప్రకారం.. 10 సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. అది చిన్న రహదారి అయినా పెద్ద ప్రాజెక్టు అయినా సాగునీటి ప్రాజెక్టు అయినా తాగునీటి ప్రాజెక్టు అయినా కూడా సదరు కాంట్రాక్టర్ 10 సంవత్సరాలు పాటు ఆ ప్రాజెక్టుకు బాధ్యత వహించాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తొలి ఐదు సంవత్సరాలు పాటు విడతల వారీగా ఇస్తారు. కాంట్రాక్టర్ ఖర్చు చేసే సొమ్మును కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నిధులు మాత్రం పది సంవత్సరాలు పాటు కొనసాగిస్తారు.

ఇది సమస్యగా మారింది. సాధారణంగా అంత సుదీర్ఘకాలం పాటు కాంట్రాక్టర్లు వేచి చూసే పరిస్థితి లేదు. ఎందుకంటే వారు కూడా అప్పులు తీసుకొచ్చి పనులు చేయిస్తారు. అలాగే కూలీలకు, సామాగ్రికి, యంత్రాలకు ఖర్చు పెడతారు. కాబట్టి అంత సుదీర్ఘకాలం పాటు ఎదురు చూసే పరిస్థితి వారికి కనిపించడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల కోట్ల రూపాయలకు పైగా చేపట్టాల్సిన పనులు ఆగిపోయాయి. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ‘మన వాళ్లు కూడా రావడం లేదా’ అని మంత్రుల వద్ద ఆయన ప్రశ్నించారు. దీనికి మంత్రులు కూడా రావడం లేదనే సమాధానం చెప్పారు. సుదీర్ఘ కాలం పాటు వేచి ఉండడం, వారు ఖర్చు చేసిన సొమ్మును 10 సంవత్సరాల పాటు నిలిపివేయడం వంటివి ప్రధాన సమస్యగా మారాయిని, దీంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది కేంద్రం పెట్టిన నిబంధన అని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయలేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

అయితే దీనివల్ల స్థానికంగా పనులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడడం.. మళ్లీ వచ్చే ఎన్నికల నాటికి ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సి రావడం వంటివి ఇబ్బందికరంగా మరనున్నాయి. దీనికి మధ్య మార్గంగా ఏం చేయాలనే దానిపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు.

# ద్రవిడ్, కల్లిస్‌ను బీట్ చేసిన రూట్: ఇక సచిన్ ఆల్ టైమ్ రికార్డ్‌పైనే కన్ను





**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో తన హవా కొనసాగిస్తున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో వేల కొద్ది పరుగులు చేస్తూ దిగ్గజాల రికార్డులు బద్దలు కొడుతూ ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలోనే రూట్ మరో అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన మూడో బ్యాటర్?గా రికార్డ్ సృష్టించాడు. మాంచెస్టర్ వేదికగా ఇండియాతో జరుగుతోన్న నాలుగో టెస్టులో రూట్ ఈ ఘనత సాధించాడు. తద్వారా భారత మాజీ క్రికెటర్ రాహుల్ ద్రావిడ్ (13288 రన్స్), దక్షిణాఫ్రికా గ్రేట్ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (13289) రికార్డును బద్దలు కొట్టి టెస్ట్ క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్?కు ముందు టెస్టుల్లో మోస్ట్ రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో ఈ ఇంగ్లీష్ బ్యాటర్ మూడో స్థానంలో ఉన్నాడు. రాహుల్, కల్లిస్?ను అధిగమించి మూడో స్థానానికి చేరుకోవడానికి 31 పరుగులు అవసరం కాగా మాంచెస్టర్ టెస్టులో 31 పరుగులు చేసి రాహుల్, కల్లిస్? ద్వయాన్ని బీట్ చేశాడు రూట్.

టెస్టు క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో ఇక రూట్ కంటే సచిన్, రికీ పాటింగ్ మాత్రమే ఉన్నారు. 15921 పరుగులతో అత్యధిక టెస్ట్ రన్స్ చేసిన జాబితాలో సచిన్ టాప్ ప్లేసులో కొనసాగుతుండగా..

13378 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాటింగ్. రూట్, పాంటింగ్ మధ్య కూడా కొన్ని పరుగుల తేడా మాత్రమే ఉండటంతో ఆస్ట్రేలియా ప్లేయర్?ను కూడా ఈ సిరీస్?లోనే రూట్ అధిగమించే అవకాశం ఉంది. ఇది జరిగితే ఇక రూట్ లక్ష్యం సచిన్ ఆల్ టైమ్ రికార్డ్ పైనే.

# మైనర్‌పై అత్యాచారం.. ఆర్‌సీబీ పేసర్ యశ్ దయాళ్‌పై మరో కేసు నమోదు

- ఇటీవలే యూపీ యువతి ఫిర్యాదు మేరకు యశ్‌పై కేసు
- తాజాగా రాజస్థాన్‌కు చెందిన మరో అమ్మాయి పోలీసులకు ఫిర్యాదు
- క్రికెట్ కెరీర్ చూపిస్తానంటూ తనపై రెండేళ్లుగా అత్యాచారం చేసినట్లు ఆరోపణ
- క్రికెటర్‌పై పోక్సో కేసు నమోదు చేసిన రాజస్థాన్ పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బౌలర్ యశ్ దయాళ్‌పై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ యువతి ఫిర్యాదు నేపథ్యంలో ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని యువతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే కోవలో తాజాగా రాజస్థాన్‌కు చెందిన మరో అమ్మాయి అతనిపై సంచలన ఆరోపణలు చేసింది. క్రికెట్‌లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్ పోలీసులు ఈ పేసర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. జైపూర్‌లో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా తొలిసారి తాను యశ్ దయాళ్‌ను కలిసినట్లు తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. క్రికెట్ కెరీర్‌లో సలహాలు ఇస్తానంటూ సీతాపూరలోని ఓ హోటల్‌కు తనను పిలిచి.. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపించింది. ఆ తర్వాత నుంచి బ్లాక్‌మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు ఆ అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే క్రికెటర్‌కు కనీసం 10 ఏళ్లు లేకపోతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది.

# రిషభ్ పంత్ తెగువ.. 'కుంబ్లే'ను గుర్తుకుతెచ్చింది

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో మూడో టెస్టులో చేతి వేలికి గాయం.. అయినా ఆగలేదు. ఇప్పుడు నాలుగో మ్యాచ్‌లో పాదం తీవ్రంగా గాయపడింది. ఫ్రాక్చర్ అయిందని.. బ్యాటింగ్‌కు దిగడం కూడా కష్టమని తొలుత అంతా భావించారు. కానీ, వచ్చేశాడు.. హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ తెగింపును చూస్తుంటే 2002లో అనిల్ కుంబ్లే (%ూఅఱశ్రీ ఖబఎఎశ్రీవ%) ఫీట్‌ను చూస్తున్నట్లు ఉందని మాజీ క్రికెటర్లు పోస్టులు పెట్టారు. దీప్ దాస్ గుప్తా, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు రావడం చూస్తుంటే అప్పట్లో అనిల్ కుంబ్లే తలకు కట్టుతో బౌలింగ్ వచ్చినట్లు ఉంది. పంత్ తీరు అద్భుతం" అని కామెంట్ చేశారు.



**అప్పుడు ఏమైందంటే?**

వెస్టిండీస్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత్ అక్కడికి వెళ్లింది. తొలి మ్యాచ్ డ్రా కాగా.. రెండో టెస్టులో భారత్ గెలిచింది. మూడో మ్యాచ్‌లో విండీస్ గెలిచింది. ఇక నాలుగో టెస్టు అటింగ్వా వేదికగా జరిగింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 513/9 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. వీవీఎస్ లక్ష్మణ్ (130), అజయ్ రాత్రా (115) సెంచరీలు సాధించగా.. రాహుల్ ద్రవిడ్ (91), వసీమ్ జాఫర్ (86) అదరగొట్టారు. అనిల్ కుంబ్లే బ్యాటింగ్ చేస్తుండగా దిల్లాన్ విసిరిన షార్ట్ పిచ్ బంతి తలకు బలంగా తాకింది. మైదానంలో కుప్పకూలిన కుంబ్లే.. కాసేపటికే బ్యాటింగ్ కొనసాగించాడు. దాదాపు 20 నిమిషాలపాటు ఆడాడు. మళ్లీ అతడు మైదానంలోకి దిగుతాడని ఎవరూ ఊహించలేదు. కానీ, తలకు కట్టుతో బౌలింగ్‌కు వచ్చాడు. 14 ఓవర్లు విసిరిన కుంబ్లే కేవలం 29 పరుగులే ఇచ్చి ఒక్క వికెట్ పడగొట్టాడు. అదీనూ డేంజరస్ బ్యాటర్ బ్రియాన్ లారాను ఎల్బీ చేయడం విశేషం. ఆ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. కానీ, అనిల్ కుంబ్లే పోరాటం మాత్రం ఇప్పటికీ గుర్తుంది. అదేతరహాలో రిషభ్ పంత్ తెగువ మరోసారి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

**వరుసగా గాయాలైనా..**

రిషభ్ పంత్ టెస్టుల్లో ఆడుతుంటే.. క్రీజ్‌లో నాట్యం చేస్తున్నట్లే ఉంటుందనేది అభిమానుల మాట. మైదానం నలువైపులా షాట్లు కొట్టేందుకు వినూత్నంగా ప్రయత్నిస్తాడు. అలా చేసే క్రమంలోనే 'మాంచెస్టర్' టెస్టులో గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, వోక్స్ యార్కర్ డెలివరీ పంత్ బ్యాట్ అంచున తాకుతూ నేరుగా పాదం మీద పడింది. నొప్పితో విలవిల్లాడిపోయాడు. పాదం అంతలావున వాచిపోయింది. రక్తం కారింది. నడిచేందుకూ ఇబ్బంది పడ్డాడు. వెంటనే అతడిని గోల్ఫ్‌కార్ట్ అంబులెన్స్‌లో డగౌట్‌కు తీసుకెళ్లారు. స్కానింగ్ రిపోర్ట్ బయటకు రివీల్ అయ్యాక అతడు ఆడటం కష్టమని అంతా భావించారు. సరిగ్గా నిలబడేందుకూ ఇబ్బంది పడిన పంత్ 'అవసరమైతే బ్యాటింగ్‌కు వస్తాడు' అని బీసీసీఐ చెప్పిన కాసేపటికే క్రీజ్‌లోకి దిగాడు. బ్యాటింగ్‌కు వస్తున్నప్పుడు పంత్‌ను అభినందిస్తూ ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఓవైపు ఇబ్బంది పడుతూనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలర్లు ఏమాత్రం కనికరం లేకుండా పంత్ కాలినే టార్గెట్ చేసినా అతడు బెదరలేదు. జట్టు కోసం తానెప్పుడూ సిద్ధమని మరోసారి నిరూపించాడు.



నిక్కీ తంబోలి చీరలో మెస్మరైజ్ చేసింది

# ఎంత హైటున్న హీరో అయినా ఒకే!



లవ్ టుడే%-%తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ పుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే %-%సింగిల్%-% తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది.

సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీగా వైరల్ అవుతోంది. %-%సింగిల్%-% తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డండి కాదు. మరి హైట్ సంగతేంటి? అంటే అమ్మడు ఎత్తు ఐదు అడుగులే. అయినా సరే నటిగా తానెంత ఎంత పెద్ద స్టార్ అయినా....ఎంత హైట్ ఉన్నా సరే మ్యానేజ్ చేస్తానంటూ నమ్మకాన్ని వ్యక్తం చేసింది. నటికి హైట్ అన్నది పెద్ద సమస్య కాదని ధీమా వ్యక్తం చేసింది. నిజమే నిజం గా హైట్ సమస్య అయితే రష్మికా మందన్నా నేషనల్ క్రష్ అయ్యేదా? నేడు రష్మిక పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. రష్మిక ఇవానా కంటే కాస్త పొడవు. 5.3 రష్మిక హైట్. కానీ కెమెరా యాంగిల్ లో రష్మిక కంటే ఇవానా ఎత్తుగా కనిపిస్తుంది. శరీరంలో కొన్ని రకాల మార్పులే ఇలాంటి వ్యత్యాసానికి దారి తీస్తుంటాయి? అన్నది తెలిసిందే. ప్రస్తుతం ఇవానా టాలీవుడ్ నే టార్గెట్ చేసి పనిచేస్తున్నట్లు తెలిపింది. ఇక్కడ అవకాశాలు వస్తే ఇక్కడే బిజీ అవ్వాలని కోరుకుంటుంది. నటిగా ఇవానాను ఎంచాల్సిన పనిలేదు. మంచి పెర్ఫార్మర్. యువ నాయికలకు బాగా సెట్ అవుతుంది. కెరీర్ ఇప్పుడే మొదలైంది కాబట్టి నిర్మాతలకు అందుబాటులో ఉంటుంది. మరి ఇవానా ప్రతిభను ఎంత మంది గుర్తిస్తారో చూడాలి.



బ్లాక్‌మెయిల్ ఈవెంట్‌లో చంద్రిక రవి భారతీయ వస్త్రధారణ

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com